Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 84 హైదరాబాద్ శనివారం 18 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04






# కాంగ్రెస్ అదుర్స్!

## అన్ని వర్గాలకూ హస్త అభయం

- అంచనాలకు మించిన ఎన్నికల మెనిఫెస్టో
- సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రతి రోజ ప్రజాదర్బార్..
- బీఆర్ఎస్ హయాంలో అవినీతి, కుంభకోణాలపై ఉన్నత స్థాయి విచారణ
- ఉద్యమ అమర కుటుంబాలకు పెద్దపీట
- అధికారంలోకి వచ్చిన 53 రోజుల్లోనే గ్రూప్ -1 ఉద్యోగాల భర్తీ
- ధరణి స్థానంలో భూమాత
- ప్రభుత్వ, పౌర భూముల పరిరక్షణకు చట్టాలు
- సంచలనంగా వందరోజుల్లో వెనక్కి నిషేదిత జాబితా భూమి అంశం
- ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు.. అమల్లోకి పాత పెన్షన్ విధానం
- జీవో 317 అమలుపై పున:సమీక్ష
- ఒప్పంద ఉద్యోగులకు ఉద్యోగ భద్రత
- కాళేశ్వరం అవినీతిపై హై కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ
- ప్రాణహిత=చేవెళ్ల ప్రాజెక్టు పూర్తికి హామీ
- తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే మెగా డీఎస్సీ
- కాంగ్రెస్ మెనిఫెస్టోను విడుదల చేసిన ఏఐసీసీ చీఫ్ ఖర్గే

తెలంగాణ వీణ, హైదరాబాద్, వివిధ వర్గ మేధావుల సలహాలు, సూచనలు.. అనేక చర్చలు.. లోతైన అధ్యయనం, పరిశీలన.. సుదీర్ఘ కసరత్తు తర్వాత ఎట్టకేలకు... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను శుక్రవారం విడుదల చేసింది. మెనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు నేతృత్వంలో కమిటీ రూపొందించిన ఎన్నికల ప్రణాళికను ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గాంధీ భవన్ లో విడుదల చేశారు. అభయహస్తం.. మేనిఫెస్టో పేరుతో ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సౌభాగ్యం అంటూ 37 అంశాలు.. 42 పేజీలతో కూడిన మెనిఫెస్టోలో అంచనాలకు మించిన వరాలను కాంగ్రెస్ ప్రకటించింది. అలాగే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన కాంగ్రెస్ ఫిబ్రబర్ 1,2024న గ్రూప్ –1 ఉద్యోగాలు భర్తీ చేస్తామనీ ప్రకటించింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఖర్గే.. తమ మేనిఫెస్టోను తెలంగాణ ప్రజలకు అంకితం చేశామని చెప్పారు. హిందువులకు భగవద్గీత , ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్లకు బైబిల్ మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి మేనిఫెస్టో అంతటి విలువైనదని ఏఐసీసీ చీఫ్ వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ వాటిని అమలు చేస్తోందనీ, ఇక్కడా ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేబినెట్

మిగతా 2లో..

# తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ ఎన్నికల వేళ ప్రచారంలో జోరు పెంచడంతో పాటూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేసింది. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విడుదల చేశారు. సుమారు 42పేజీలతో, 62 అంశాలను ప్రస్తావించారు. గతంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు అనుబంధంగా ఈ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారు. అభయ హస్తం పేరుతో మ్యానిఫెస్టోను రూపకల్పన చేశారు. తెలంగాణ ఎన్నికల వేళ ప్రచారంలో జోరు పెంచడంతో పాటూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేసింది. హైదరాబాదలోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విడుదల చేశారు. సుమారు 42పేజీలతో, 62 అంశాలను ప్రస్తావించారు. గతంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు అనుబంధంగా ఈ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారు. అభయ హస్తం పేరుతో మ్యానిఫెస్టోను

మిగతా 2లో..



6లో..

# ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరిన రాములమ్మ

సినీనటి, మాజీ ఎంపీ విజయశాంతి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విజయశాంతి ఇటీవల భాజపా జాతీయ కార్యవర్గ సభ్యురాలి పదవి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపిన రాములమ్మ కిషన్‌రెడ్డి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పార్టీ తీరుపై ఆగ్రహంగా విజయశాంతి

# ధరణి పేరుతో భారీ భూ కుంభకోణం

ఇది కాళేశ్వరం కంటే పెద్ద స్కామ్
బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్ చార్జ్ ప్రకాశ్ జవదేకర్



2లో..



8లో..

# కాంగ్రెస్ విజయం తెలంగాణకు స్వర్ణయుగానికి నాంది

ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం

# కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఒక మాయల గారెడి

- భూ భారతిని తెస్తే మళ్లీ పాత కథే
- పైరవీకారులు, దళారులదే రాజ్యం
- భూ భారతితో ప్రజలకు మేలు జరిగిందేమీ లేదు
- ఆలోచించండి ఎవరిని గెలిపిస్తే రాష్ట్రం బాగుపడుతదో చూసి ఓటేయండి
- ఆగమై రాష్ట్రాన్ని నాశనం చేయవద్దు

తెలంగాణ వీణ, కరీంనగర్ : కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్, పరకాల నియోజకవర్గాల ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోపై బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అది ఒక మాయల గారెడీ అని వ్యాఖ్యానించారు. పదేళ్ళు కష్టపడి తీసుకొచ్చిన ధరణిని తీసివేసి దాని స్థానంలో భూ భారతి అనే పోర్టల్ ను తీసుకొస్తామనడంపై ధ్వజమెత్తారు. భూ భారతి గతంలో ఉన్నదేనని అన్నారు. దీని వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదన్నారు. గదే పరవీకారులు...గదే దళారుల రాజ్యం వస్తుందని హెచ్చరించారు. గతంలో ఈ ఘటనలను కళ్లారా చూసిందేనని అన్నారు. కాంగ్రెస్ కు ఓటేసి....మళ్లీ అలాంటి ప్రభుత్వాన్ని తెచ్చుకుందామా? అని కేసీఆర్ ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయంలో జరిగిన అభివృద్ధిని, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని బేరజు వేసుకుని ఓటర్లు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎవరిని గెలిపిస్తే రాష్ట్రం బాగుపడుతుందో ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్, పరకాల నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ తీసుకొస్తామన్న

మిగతా 2లో..






# ఈసీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

తెలంగాణ వీణ, న్యూఢిల్లీ : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు సమీకృత నియంత్రణ వ్యవస్థ – ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన 35,356 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిస్థితులను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తెలుసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. తనిఖీలు, స్వాధీనాలు, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, 1950 కాల్ సెంటర్ కు అందిన ఫిర్యాదులు, అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద తనిఖీలు తదితర అంశాలపై కంట్రోల్ రూమ్ ద్వారా సమీక్షిస్తామని అధికారులు వెల్లడించారు.

# కాంగ్రెస్ అదుర్స్!

మొదటిపేజీ తరువాయి..
ఏర్పాటైన తొలి రోజే గ్యారంటీలు, డిక్లరేషన్ల అమలుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని చెప్పారు. ప్రజలు బాగు పడతారని కాంగ్రెస్ తెలంగాణ ఇస్తే.. జనాలను దోచుకునే వాళ్లు రాజ్యమేలుతున్నారని బీఆర్ఎస్ నేతలను విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళల బ్యాంకు ఖాతాల్లో ప్రతి నెలా 2500 నగదు జమా, రూ. 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం తొలి ప్రాధాన్యతాంశాలుగా చెప్పారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, డిక్లరేషన్లతోనే రాష్ట్రంలో హస్తం గెలుపు ఖాయమైందన్నారు. తాజాగా విడుదల చేసిన మెనిఫెస్టోతో కాంగ్రెస్ గెలుపును ఏ శక్తీ ఆపలేదన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అభయహస్తం మేనిఫెస్టోని పీపుల్స్ మేనిఫెస్టోగా అభివర్ణించారు. ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావడానికి ఈ మెనిఫెస్టో దోహదపడుతుందన్నారు. అధికారంలోకి రాగానే తెలంగాణలో కులగణన చేస్తామన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ తీసుకువస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడంతో పాటు కౌలు రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. గత ప్రభు త్వాలు పంపిణీ చేసిన అసైన్డ్ భూములు బిఆర్ఎస్ ప్రభు త్వం బలవంతంగా గుంజుకున్నదన్న ఆయన వాటిని తిరిగి ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు. ప్రజలకు సంపద ఎలా ప్రజలకు పంచాలో కాంగ్రెస్ మానిఫెస్టోలో పొందుపరిచారని శ్రీధర్‌బాబుకు కితాబిచ్చారు. రాష్ట్రంలో దగపడ్డ తెలంగాణ బిడ్డలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ మేనిఫెస్టోని రూపొందించామని మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించామన్న ఆయన అన్ని వర్గాల సంఘాలను సంప్రదించి మెనిఫెస్టో అంశాలకు రూపకల్పన చేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ తదితరులు పాల్గొన్నారు.

**అంశాలు.. చర్చనీయాంశాలు..!**

ఇప్పటికే ప్రకటించిన ఆరు గ్యారంటీలు, రైతు, యూత్, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ డిక్లరేషన్లతో పాటు గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, భూ కబ్జాలు, అక్రమణలు, ప్రభుత్వ, ఒప్పంద ఉద్యోగులు, నిరుద్యోగ సమస్యల అంశాలను మెనిఫెస్టోలో పొందుపర్చారు. ముఖ్యంగా అక్రమాల ధరణికి బదులు కొత్త యాప్‌ను అమల్లోకి తెస్తామని పదే పదే ప్రకటించిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దాని స్థానంలో భూమాత పోర్టల్‌ను పొందుపర్చారు. సమగ్ర భూకమతాల సర్వే ఆధారంగా భూ హక్కులు కోల్పోయిన రైతులందరికీ న్యాయం, కోనేరు రంగారావు ల్యాండ్ కమిటీ సిఫార్సుల అమలు, భూకమతాల సర్వేతో ప్రతి రైతుకు 'భూధార్ కార్డు',ప్రభుత్వ భూముల పరిరక్షణకు ల్యాండ్ కమీషన్, పౌర భూముల పరిరక్షణకు రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు, వంద రోజుల్లో నిషేధిత జాబితాలో చేర్చిన పట్టా భూముల తొలిగింపు అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి, అవకతవకలపై సిట్టింగ్ హై కోర్టు జడ్జితో విచారణ చేపడతామని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల మూడు డీఏలు తక్షణ చెల్లింపుతో పాటు ప్రతి నెల ఒకటో తేదిన జీతాల చెల్లింపు, 15 రోజుల్లో సప్లిమెంటరీ బిల్లుల చెల్లింపు, సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు, జీవో 317ను సమీక్షించి బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, ట్రాన్స్‌ఫర్ క్యాలండర్ ద్వారా వేసవిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల బదిలీలు, కొత్త పీఆర్సీ ప్రకటన ఆరు నెలల్లోపు సిఫార్సుల అమలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశావర్కర్లకు, ఐకేపీ ఉద్యోగుల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం.. బకాయిపడ్డ రెండు పీఆర్సీల చెల్లింపు, ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతి. ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.12వేల ఆర్థిక సాయం, రవాణా వాహనాలపై సింగల్ పర్మిట్ విధానం, పట్టణాల్లో ఆటోనగర్‌లు ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలానాలపై 50శాతం రాయితిని ప్రకటించారు.

**ప్రజాదర్బార్ ప్రతిష్టాత్మకమే..!**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రతి రోజు ప్రజాదర్బార్ తో పాటు ఎమ్మెల్యేలు సైతం ప్రజాదర్బార్ నిర్వహిస్తారని మెనిఫెస్టోలో పొందుపర్చారు. ప్రభుత్వ పథకాల అమలు కోసం గ్రామీణ వాలంటీర్ వ్యవస్థ, జిల్లాల, మండలాల పునర్వ్యవస్థీకరణను పరిశీలించి నూతన జిల్లాలు, మండలాల ఏర్పాటు చేస్తామని. కొత్తగా ఏర్పాటు చేసే ఓ జిల్లాకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నామకరణం చేస్తామని మెనిఫెస్టోలో పొందుపర్చారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు వారి తల్లిదండ్రులు, భార్యకు రూ.25వేల పెన్షన్, అమర కుటుంబానికి 250 గజాల ఇంటి స్థలం, ఉద్యమంలో నమోదైన కేసుల ఎత్తివేత, జూన్ 2న తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు.

**నిరుద్యోగ హామీలు**

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ.. మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బాక్ లాగ్ పోస్టుల భర్తీ. ప్రతి ఏడాది జూన్ 2న నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి.. సెప్టెంబర్ 17లోపు నియామకాలు పూర్తి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతి నెల రూ. 4వేల నిరుద్యగో భృతి, ప్రత్యేక చట్టంతో టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ.

**ఉద్యోగ వరాలు !**

పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల మూడు డీఏలు తక్షణ చెల్లింపు. ప్రతి నెల ఒకటో తేదిన జీతాల చెల్లింపు, 15 రోజుల్లో సప్లిమెంటరీ బిల్లుల చెల్లింపు, సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు, జీవో 317ను సమీక్షించి బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, ట్రాన్స్‌ఫర్ క్యాలండర్ ద్వారా వేసవిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల బదిలీలు, కొత్త పీఆర్సీ ప్రకటన ఆరు నెల్లోపు సిఫార్సుల అమలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశావర్కర్లకు, ఐకేపీ ఉద్యోగుల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం కింద పని దినాలు 150 రోజులకు, కనీస వేతనం రూ.350కు పెంపు. పరిష్కారం దిశగా నీటి సమస్య కృష్ణా నదీ జలాలలో తెలంగాణకు రావల్సిన న్యాయమైన వాటా కోసం కృషి, పాలమూరు=రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదాకు కృషి, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత=చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేసి ఎగువ ప్రాంతాలైన ఆదిలాబాద్, ఇతర జిల్లాలకు నీటి సదుపాయం. రాష్ట్ర వ్యాప్తంగా 40వేల చెరువుల నిర్వహణ, మరమ్మత్తులను ప్రభుత్వం గుర్తించి వాటి బాద్యతను నీటి సంఘాలకు అప్పగింత.

**విద్యాసోపానం!**

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగం వాటా 6శాతం నుండి 15శాతం వరకు పెంపు, మూతబడ్డ 6వేల ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణ, దశలవారీగా సర్కారు స్కూళ్లలో ఇంగ్లీష్ మాద్యమంలో బోధన, వచ్చే ఐదేళ్లలో నాణ్యమైన ఎడ్యుకేషనల్ హబ్‌గా తెలంగాణ, ప్రతి విద్యార్ధికి రూ. 5లక్షల విద్యా భరోసా కార్డు, ఉచిత వైఫై, ప్రతి మండలానికి ఆధునాతన, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నత పాఠశాలల ఏర్పాటు, విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత రవాణా, మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. పదివేల గౌరవ వేతనం, జూనియర్, డిగ్రీ కాలేజీల్లో గెస్ట్ ఫ్యాకల్టీలకు రూ. 42వేలు, యూనివర్సిటీల్లో పార్ట్ టైం లెక్చరర్ల గౌరవ వేతనం రూ. 50వేలు. యూనివర్సిటీల్లో రీసర్చ్ స్కాలర్‌కు ప్రతి నెల రూ. 10వేలు ఫెలోషిప్ సాయం, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో కొత్త యూనివర్సిటీలు, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టుల భర్తీ, ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ఫీ రెగ్యులేటరీ కమిటీ, 67 డిగ్రీ, ఎయిడెడ్ కాలేజీలకు పూర్వ వైభవం. విద్యాజ్యోతుల పథకం కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదో తరగతి పాసైతే రూ. పది వేలు, ఇంటర్ చదివిన వారికి రూ. 15వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ.25వేలు, పీజీ చదివిన వారికి రూ. లక్షలు, ఎంఫిల్. పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి రూ. 5లక్షల సాయం. ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఎస్సీ., ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు.

**మైనార్టీలకు పెద్దపీట..!**

ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెల్లలోపే కుల గణన చేపట్టి.. ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాసంస్థల్లో, సంక్షేమ పథకాలలో మైనార్టీలతో సమా అన్ని వెనకబడిన తరగతులకు రిజర్వేషన్లు. మైనార్టీ బడ్జెట్ రూ. 4 వేల కోట్లకు పెంపు.. బడ్జెట్ నిధులు వినియోగాన్ని నిర్ధారించడానికి ప్రత్యేకంగా మైనార్టీల సబ్ ప్లాన్. నిరుద్యోగ మైనార్టీ యువతకు, మహిళలకు సబ్సీడి రుణాలు అందించేందుకు ఏటారూ. వెయ్యి కోట్ల కేటాయింపు

**వ్యవసాయం పండుగ..!**

వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్, రైతులకు రూ. 3లక్షల వరకు వడ్డీ లేని పంటరుణాలు, రద్దయిన ఆదర్శ రైతు విధానం పునరుద్ధరణ.. మండలానికో మార్కెట్ యార్డు, వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాల ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలులో తేమ శాతం నెపంతో తరుగు తీసే విధానం రద్దు. ప్రజాభిప్రాయ సేకరణతో హై కోర్టు ఆదేశానుసారం ఫార్మా సిటీల రద్దు. పాల ఉత్పత్తిదారులకు లీటరుకు రూ. 5 ప్రోత్సాహకం.

**యువత= ఉపాధి కల్పన**

తొలి క్యాబినెట్ సమావేశంలోనే మెగా డీఎస్సీ ప్రకటన.. ఆరు నెలల్లోపు ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, 2లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులలో నిరుద్యోగ యువతకు అవకాశం, రూ. వెయ్యి కోట్లతో రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుతో యువతకు స్వయం ఉపాధి కల్పన, ప్రతి జిల్లా కేంద్రంలో పారిశ్రామిక వార్డు ఏర్పా టు దానికనుగూణంగా ఉపాధి నైపుణ్య కేంద్రం ఏర్పాటుతో ఉపాధి, అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో తెలంగాణ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు.

**వైద్యరంగం!**

108,104 అంబులెన్స్‌ల ఆధునీకరణ.. విస్తరణ, జిల్లా కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ, నియోజకవర్గ, పట్టణ కేంద్రంలో వందపడకల సూపర్ స్పెషాలిటీ, ప్రసూతి ఆస్పత్రులు, గ్రామీణ వైద్యులకు ఆరు నెలల శిక్షణతో పాటు 2009 యాక్ట్ అమలు, ఆరోగ్య శ్రీ పరిధి రూ. 10లక్షలకు పెంపు, ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సు పోస్టుల భర్తీ.

**గృహనిర్మాణం!**

ఇల్లు లేని వారికి స్థలం ఉంటే నూతన గృహ నిర్మాణం కోసం రరూ. 5లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ. 6లక్షలు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇంటి స్థలంతో పాటు రూ. 5లక్షల సాయం. మినీ సూపర్ మార్కెట్లుగా రేషన్ షాపులు, రేషన్ డీలర్లకు రూ. 5వేల గౌరవ వేతనంతో పాటు కమిషన్ పెంపు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్.

**పారిశ్రామిక తెలంగాణ దిశగా..!**

2030 నాటికి తెలంగాణను 500 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే చర్యలు.. ఉమ్మడి జిల్లా కేంద్రంలో పారిశ్రామిక వాడలు, ప్రత్యేక పారిశ్రామిక విధానంతో నిరుద్యోగులకు



చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు భారీ ప్రోత్సహాకాలు, జాతీయ రహదారి 67 వెంట హైదరాబాద్= మిర్యాలగూడ ఇండస్ట్రీయల్ కారిడార్, హైదరాబాద్ ను ఆటోమొబైల్, లాజిస్టిక్స్ పరిశ్రమల గమ్యస్థానంగా చేసేందుకు కృషి, భద్రాచలం, ఆసిఫాబాద్‌లో తేనెటీగల పెంపకం, తేనె ఉత్పత్తి కోసం పరిశోధన, అభివృద్ధి కేంద్రాల ఏర్పాటు, పట్టుపురుగుల పెంపకం ప్రోత్సాహకం కోసం నాగర్‌కర్నూల్, జగిత్యాలలో సెరికల్చర్ కోసం పరిశోధన, అభివృద్ధి కేంద్రాలు, 44వ నెంబర్ జాతీయ రహదారి వెంట ఆదిలాబాద్, నిర్మల్ నుండి హైదరాబాద్ వరకు ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీయల్ కారిడార్, విజయ డైరీని దేశంలోనే అగ్రగామి పాలబ్రాండ్ గా అభివృద్ధి, ఆమె అండగా కళ్యాణమస్తు కింద నిరుపేద ఆడబిడ్డ వివాహానికి రూ. లక్ష ఆర్థిక సాయంతో పాటు ఇందిరమ్మ కానుకగా తులం బంగారం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్వయం సహాయక బృందాలకు పావల వడ్డీతో రుణాలు, అంగన్వాడీ టీచర్లకు వేతనం రూ. 18వేలకు పెంపుతో పాటు ఉద్యోగ భద్రత.

**కులాలకు అభయం!**

ఎస్టీ జాబితాలో వాల్మీకి బోయలు, జాతీయ పండుగగా సమ్మక్క సారలమ్మ ఉత్సవాలు. యాదవ, కురుమ, మున్నూరుకాపు, పద్మశాలీ, గౌడ, నాయి బ్రాహ్మణ, విశ్వకర్మ, వడ్డెర, రజక, పెరిక, ముదిరాజ్ కులస్తులకు సరిపడ నిధులతో కార్పొరేషన్ల ఏర్పాటు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశలో బీసీ జాడితా నుండి తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చే అంశంపై పున:పరిశీలన, సంచార జాతులకు విద్య, ఉద్యోగ అవకాశాలతో 5శాతం రిజర్వేషన్, బీసీ పారిశ్రామిక వేత్తలకు ప్రత్యేక రాయితీలు, క్రిమిలేయర్ విధానం తొలగింపు కోరుతూ కేంద్రానికి సిఫార్సు, అమెజాన్, ఫ్లిప్‌కార్డులతో చేనేత ఉత్పత్తుల అనుసంధానం, జూనియర్ న్యాయవాదులకు మొదటి ఐదేళ్ల లకు రూ.5 వేల గౌరవ భృతి. రూ. 100 కోట్లతో జర్నలిస్టల సంక్షేమ నిధి, హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల్లో జర్నలిస్టుల ఇళ్ళ సమస్యకు పరిష్కారం. ఎన్నారైల సంక్షేమ బోర్డ్, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్, దేవాలయాలకు దూప దీప నైవేద్యం కింద నెలకు రూ.12 వేలు, సింగరేణిలో కారుణ్య నియామకాల విధానం పున: పరిశీలించి సరళీకృతం అంశాలను పొందుపర్చారు.

## తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల

మొదటిపేజీ తరువాయి..
రూపకల్పన చేశారు. తెలంగాణకు అవసరమైనన్ని అంశాలు ఇందులో ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పెద్దలు వేణుగోపాల్‌తో పాటూ రేవంత్ రెడ్డి తదితర తెలంగాణ నాయకులు హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను గీత, ఖురాన్, బైబిల్‌తో పోల్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సునామీ సృష్టించబోతోందన్నారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ మేలు జరిగేలా ఉంటుందన్నారు.

**మ్యానిఫెస్లోలోని ముఖ్యాంశాలు..**

మేనిఫెస్టోలో జాబ్ క్యాలెండర్‌ను పొందుపరిచారు.
దళిత, గిరిజనులకు మేలు చేకూర్చేలా మ్యానిఫెస్టో ఉందన్నారు.
మొదటి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేసేలా చర్యలు చేపడతాం.
రైతులకు 24గంటలు ఫ్రీ కరెంట్. కాళేశ్వరం ముంపు బాధితులకు సాయం.
ముంపు నివారనకు కరకట్టల నిర్మాణం.
ఫిబ్రవరి 1 నుంచి జూన్ 1 వరకూ గ్రూప్ ఉద్యోగాల నోటిఫికేషన్.
ప్రతి రోజూ సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ ఏర్పాటు చేస్తాం.
2లక్షల రుణమాఫీ, 3 లక్షల వరకూ వడ్డీ లేని రుణం అందిస్తాం.
రాష్ట్రంలో కొత్తగా ట్రిపుల్ ఐటీలు నిర్మిస్తాం.
విత్తనాలు, ట్రాక్టర్లు, ఎరువులు కొనుగోలుపై సబ్సీడీ అందిస్తాం.
18ఏళ్లు పైబడిన ప్రతి విద్యార్థికి స్కూటీ.
నిరుద్యోగుల కోసం యూత్ కమిషన్.. రూ. 10లక్షల వడ్డీ లేని రుణం.
జూన్2న నోటిఫికేషన్.. సెప్టెంబరు 17 లోపూ ఉద్యోగాల భర్తీ.
నిరుద్యోగ యువతకు నెలకు 4,000 నిరుద్యోగ భృతి
రైతులు, కౌలు రైతులకు ఏడాదికి రూ. 15వేలు ఆర్థిక సాయం.
రైతు కూలీలకు రూ. 12వేలు ఆర్థిక సాయం
అన్ని పంటలకు మద్దతు ధర, చక్కెర కర్మాగారాలు తెరవడం, పసుపు బోర్డు ఏర్పాటు. భూమి లేని రైతులకు సైతం రైతు భీమా. ధరణి పోర్టల్ రద్దు.
అమరవీరుల కుటుంబంలో ఒకరికి నెలకు రూ.25వేలు గౌరవ వేతనం
అమరవీరుల కుటుంబంలో ఒకరికి సర్కార్ కొలువు.
విద్యార్థులకు ఫ్రీ వైఫై సౌకర్యం.ఆరోగ్య శ్రీ పథకం రూ. 10లక్షలకు పెంపు
ప్రతి విద్యార్థికి రూ. 5లక్షల విద్యా భరోసా కార్డు.
మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం రూ. 10వేలకు పెంపు.దాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఒక మాయల గారెడి








మొదటిపేజీ తరువాయి..
భూ భారతి కొత్తదేం కాదన్నారు. గతంలోనే తీసుకొచ్చారన్నారు. అయినా దానితోటి ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు బాగా ఆలోచించాలన్నారు. ఎన్నికల ముందు ఒక్క తప్పిదం చేసినా దాని ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుందన్నారు. దేశంలో అతి చిన్న వయస్సు గల రాష్ట్రం అయినప్పటికీ.... ప్రగతిలో మాత్రం తెలంగాణను మొదటి స్థానంలో నిలుపామన్నారు. ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన రాష్ట్రాన్ని మరోసారి కాంగ్రెస్‌కు అప్పగిస్తే..... కుక్కలు చింపిన విస్తరాకుల మాదిరిగా తయారవుతుందని హెచ్చరించారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా బీఆర్ఎస్ పార్టీ 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇస్తున్నదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు చాలు అని అంటున్నదని విమర్శించారు. అందువల్ల 24 గంటలో ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా.... లేక మూడు గంటలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలో తేల్చుకోవాలని సూచించారు. తామిస్తున్న రైతుబంధు ముందు కాంగ్రెసోళ్లు ఇచ్చే రైతుబంధు వేస్ట్ అని ప్రజలే అంటున్నారన్నారు.

**పదేళ్ల కష్టం బూడిదలో పోసిన పన్నీరవుతది**

భూముల క్రయవిక్రయాల్లో అక్రమాలకు తావు లేకుండా ఉండాలన్న లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తెచ్చిందని కేసీఆర్ అన్నారు. దీని వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. పైరవీకారుల పెత్తనం లేకుండా చేశామన్నారు. దళారులను పూర్తిగా నియంత్రించగలిగామన్నారు. అలాంటి ధరణిని తీసివేసి...దాని స్థానంలో కాంగ్రెస్ భూ భారతిని తీసుకరావాలని చూస్తోందన్నారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తమంటున్నారన్నారు. దీనివల్ల తాము పడిన పదేళ్ల కష్టం బూడిదల పోసిన పన్నీరయితదన్నారు. ఈ నేపథ్యంలో ధరణి పోర్టల్‌ను ఉంచుకుంటారో..... బంగాళాఖాతంలో వేసుకుంటారో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రైతులకు మేలు జేసేవాడు కావాలనో లేక కిందమీద జేసేటోడు కావాలో తేల్చుకోవాలన్నారు. ఆలోచించకుండా ఓటేస్తే మాత్రం ఆగమైతారన్నారు. ఆ తరువాత రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరన్నారు.

# ధరణి పేరుతో భారీ భూ కుంభకోణం




తెలంగాణ వీణ, హైదరాబాద్ : ధరణి పేరుతో తెలంగాణలో భారీ భూకుంభకోణం జరిగిందని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జ్ ప్రకాశ్ జవేదకర్ ఆరోపించారు. కాళేశ్వరం స్కామ్ కంటే ధరణి స్కామ్ పెద్దదని అన్నారు. ధరణి విషయంలో తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ధరణి కారణంగా విలువైన భూములను రైతులు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి కుంభకోణంపై పూర్తిగా విచారణ జరిపి, భూ యాజమానులకు న్యాయం చేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్ లోని బీజేపీ మీడియా పాయింట్ లో ప్రకాష్ జవదేకర్ మాట్లాడారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి సర్వరోగ నివారిణిగా ప్రచారం చేసుకుంటుందని ఆయన దుయ్యబట్టారు. గ్రామాల్లోని భూమి రికార్డులను ప్రభుత్వం తీసుకుని ఎవరికీ ఆ రికార్డులను అందకుండా చేశారని ఆయన ఆరోపించారు. పట్టేదార్, పొసెషన్ (అనుభవదారుల) స్థానంలో బినామీ, అక్రమ చొరబాటుదార్ల పేర్లను చేర్చారని అన్నారు. వ్యవసాయ భూములు, ప్రైవేటు భూములు, ప్రభుత్వ భూములు, ఈడీ సీజ్ చేసిన భూములు, దేవాలయ భూములు, చెరువులు, కాందీశీకుల భూమి (ఎవాక్యూ ప్రాపర్టీ), పరిశ్రమల భూములు, భూదాన్ భూములు, ఎక్స్-సర్వీస్‌మెన్ భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు, బ్లూబుక్ ల్యాండ్స్ పెద్దమొత్తంలో అవకతవకలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న సీఆర్డీఏ సాఫ్ట్ వేర్ కు బదులుగా ధరణికి ఓ కొత్త సాఫ్ట్ వేర్ ను డెవలప్ చేశారని అన్నారు. వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా, గ్రామసభలను నిర్వహించకుండా భూ రికార్డుల ధృవీకరణ వ్యవస్థను తారుమారు చేశారని ఆయన ఆరోపించారు. దీని వలన చాల సర్వే నెంబర్లు మిస్ అయ్యాయని అన్నారు. 10 నుంచి 15 లక్షల నోషనల్ (పట్టాలేనివి) ఖాతాలు ఉన్నాయని అన్నారు. లక్షలాది ఎకరాల భూమిని ప్రొహిబిషన్ కింద ప్రభుత్వం చూపిస్తుందని ప్రకాష్ జావదేకర్ మండిపడ్డారు. ధరణి, కాళేశ్వరం కుంభకోణాలపై తప్పక విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు.

**అభివృద్ధిపై బేరజు వేసుకోవాలి**

కాంగ్రెస్ పాలనకు తమ ప్రభుత్వ పాలనకు మధ్య తేడాను చూడాలని కేసీఆర్ ప్రజలను కోరారు. కాంగ్రెస్ హయాంలో అనేక బాధలు పడిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ఇస్తామని ఇచ్చిన హామీని కూడ నిలబెట్టుకోలేదన్నారు. చివరకు తాను దీక్షకు దిగిన తర్వాతే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ను నమ్మితే మోసపోతారన్నారు. 58 ఏళ్ల పాటు కాంగ్రెస్ పాలనలో బాధలు పడ్డామన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరించామన్నారు. కాంగ్రెస్ పాలనలో రూ. 200 పెన్షన్లు ఉండగా తమ ప్రభుత్వం రెండువేలకు పెంచిందన్నారు. మరోసారి అధికారం కల్పిస్తే వచ్చే ఐదేళ్లలో పెన్షన్ ను రూ. 5016 వరకు పెంచుతామన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతు చనిపోతే రూ. 5 లక్షల భీమాను కూడ అందిస్తున్నామన్నారు. రానున్న కాలంలో కొండగట్టు ఆలయాన్ని దివ్య ధామంగా తీర్దిదిద్దుతామని కేసీఆర్ హామీ ఇచ్చారు. రూ. 1000 కోట్లు ఖర్చు పెట్టి కొండగట్టును అభివృద్ధి చేస్తామన్నారు. కొండగట్టు అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించినట్టుగా ఆయన వివరించారు. గతంలో ఈ ప్రాంతంలో నీటి కోసం వందల బోర్లు వేసిన విషయాన్ని కేసీఆర్ గుర్తు చేశారు.రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ ను 24 గంటల విద్యుత్ ను సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కేసీఆర్ చెప్పారు. ప్రధాన మంత్రి మోడీ స్వంత రాష్ట్రం గుజరాత్ లో కూడ 24 గంటల ఉచిత విద్యుత్ రైతులకు అమలు చేయడం లేదన్నారు. రైతుల కష్టాలు తీరేలా ఒక ప్రణాళికను రూపొందించినట్టుగా ఆయన చెప్పారు.

**రాష్ట్రంపై మోడీది సవతి ప్రేమ**

దేశంలో 157 మెడికల్ కాలేజీలను కేంద్రం ఏర్పాటు చేస్తే తెలంగాణకు ఒక్కటి కూడ మంజూరు చేయలేదని విమర్శించారు. అలాగే దేశ వ్యాప్తంగా నవోదయ స్కూళ్లను మంజూరు చేసిన కేంద్ర సర్కార్ తెలంగాణకు ఒక్క స్కూల్ కూడ ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ విషయమై ఓటు కోసం వచ్చే బీజేపీ నేతలను నిలదీయాలన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి అధికారాన్ని అప్పగిస్తే 24 గంటల పాటు నల్లా నీటాన్ని అందిస్తామన్నారు. ఆ దిశగా పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే దేశంలో ఒక రూపాయికి నల్లా కనెక్షన్ ఎవరైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. దానిని కూడా తమ ప్రభుత్వం అమలు చేసి చూపించిందన్నారు. ఒక రూపాయికి నల్లా కనెక్షన్ ఇవ్వడంతో, మహిళలు బిందెలు పట్టుకుని బజారుకు రావడం లేదన్నారు. ఇది అభివృద్ధి కాదా? అని కేసీఆర్ అడిగారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఓటర్లు వివేకంతో నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన పెనుమార్పులకు శ్రీకారం చుట్టనున్న ఈ ఎన్నికల్లో మరోసారి గులాబీ పార్టీని ఆశీర్వదించాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..



# ఆంధ్రప్రదేశ్

## జనసేనతోనే మా పయనం

**వచ్చే ఎన్నికల్లో కలిసే పోటీ చేస్తాం**

**టిడిపితో పొత్తు కేంద్ర కమిటీ చూసుకుంటుంది**

**వైసిపి అవినీతి,అక్రమాలపైనే మా పోరాటం**

**ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి విమర్శ**



తెలంగాణ వీణ, నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ఏపీలో జనసేనతో పొత్తులో ఉన్నామని స్పష్టం చేశారు. అయితే టీడీపీతో పొత్తు ఇతర అంశాలపై బీజేపీ అగ్రనాయకత్వం ఎన్నికలకు ముందు నిర్ణయం తీసుకుంటుందని వెల్లడిరచారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. వైసీపీ అవినీతి, అక్రమాలు, అరాచకాలపై పోరాటం చేస్తామని దగ్గుబాటి పురంధేశ్వరి వెల్లడిరచారు. నెల్లూరు జిల్లాలో దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం పర్యటించారు. ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం...కేసులు పెట్టి వేధించడం దారుణం అని పురందేశ్వరి అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు కేంద్రమే నిధులి స్తోందని వెల్లడిరచారు. వైసీపీ ప్రభుత్వం సొంతంగా చేస్తున్న పని ఒక్కటీ కూడా లేదని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించడం విపక్షాల హక్కు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారని... పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదని విమర్శించారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పురందేశ్వరి వెల్లడిరచారు.జనసేన పార్టీతో కలిసి వెళ్తామని పురందేశ్వరి చెబుతున్నప్పటికీ.. జనసేన పార్టీ మాత్రం ఇప్పటికే టీడీపీతో పొత్తును ఖరారు చేసుకుంది. నియోజకవర్గ స్థాయి వరకూ సమన్వయం కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. రెండు పార్టీల నేతలు కలిసి పని చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అయితే ఎక్కడా బీజేపీని కలుపుకుని పోవాలని అనుకోవడం లేదు. బీజేపీ గురించి పట్టించుకోవడం లేదు. బీజేపీ నేతలు కూడా రెండు వర్గాలుగా విడిపోయారు. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడం లేదు. మొదట జనసేన ఒంటరిగా పోటీ చేయాలని అనుకుంది. కానీ తర్వాత బీజేపీతో పొత్తుల ప్రతిపాదనలు రావడంతో అంగీకరించింది. మొత్తంగా ఎనిమిది స్థానాల్లో పోటీ చేస్తున్నారు. పోటీ అయితే చేస్తున్నారు కానీ.. ప్రచారాలు చేయడం లేదు. అక్కడ టీడీపీ మద్దతు ఇస్తుందో లేదో తెలియదు. అధికారికంగా ఎలాంటి ప్రకటనలు చేయలేదు. అందుకే ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీలోనూ పొత్తుల అంశంపై బీజేపీ వైపు నుంచి కొన్ని చర్యలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర్లోనే ఉండే అవకాశం ఉండటంతో వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.



## దళితబంధు తెరాస నాయకులకే : పూస రాజు



తెలంగాణ వీణ,ముషీరాబాద్ : దళితబంధు పథకం ద్వారా టీ.ఆర్.ఎస్ నాయకులకే లబ్ది చేకూరిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా అర్హులైన వారికి రాలేదని, ఇండ్లు ఉన్నవారికే మళ్ళీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చాయని ముషీరాబాద్ బి.జె.పి ఎం.ఎల్.ఏ అభ్యర్థి పూస రాజు విమర్శించారు. శుక్రవారం ఎన్నికల ప్రచారం లో భాగంగా నియోజకవర్గం లోని ఈశ్వారయ్య బస్తీ, గగన్ మహల్, అరవింద్ నగర్ కాలనీలలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఎం ఎల్ ఏ ముఠా గోపాల్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కావాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ చేసిన అభివృద్ధి కనిపిస్తుంది కానీ ముఠా గోపాల్ చేసిన అభివృద్ధి ఏమీ కనిపించడం లేదని ఆరోపించారు. బస్తీలలో డ్రైనేజి వ్యవస్థ కూడా బాగాలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రసిడెంట్ మహేందర్ బాబు, కార్పొరేటర్ రచన శ్రీ, శ్రీనివాస్ యాదవ్, రాజకుమార్, శంకర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్మోహనం అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

**పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి ధర్మాన**

**జగన్ పాలనా విశేషాలు**

**తెలియచేయడంపై అభినందన**



తెలంగాణ వీణ, అమరావతి :జగన్మోహనం అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్' పుస్తకాన్ని మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆవిష్కరించారు. సచివాలయంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు పుస్తకావిష్కరణ చేశారు. రాష్ట్ర అభివృద్ధిపై సీఎం జగన్‌కు ఉన్న స్పష్టత ఈ పుస్తకంలో వివరించినట్లు రచయిత వేణు గోపాల్‌రెడ్డి తెలిపారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ.. 'జగన్మోహనం అభివృద్ధి పథంలో ఆంధప్రదేశ్' అనే పుస్తకంలో పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే ఈ పుస్తకాన్ని రాశారని తెలిపారు. పరిపాలనలో కొత్త విధానాలు అమలు చేస్తున్నఅంశాలు ఈ పుస్తకంలో రాయడం వల్ల భావితరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. పుస్తకం రాసిన రచయతకు ప్రభుత్వం, పార్టీ తరపున హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిభా విశేషాలను, చాతుర్యాన్ని, ఆలోచనా ధోరణిని, పరిపాలనా తీరును, వ్యక్తిత్వం, పట్టుదల తదితర అన్ని విషయాలను ఎంతో కూలంకషంగా అధ్యయనం చేయడమే కాకుండా ఆ విషయాలను సరళంగా అందరికీ అర్థమయ్యే విధంగా అంశాల వారీగా గ్రంథస్థం చేయడం ఎంతో ప్రతిభా పాటవాలతో కూడుకున్న విషయమని కొనియాడారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుచున్న పాలనా, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి తీరును 49 అధ్యాయాల్లో సవివరంగా ఈ పుస్తకంలో చాలా చక్కగా వివరించారన్నారు. ఏ రంగంలోనైనా సమర్థవంతంగా పనిచేసే వ్యక్తులను చూడటం సామాన్యమైన విషయమని, అయితే అలా చూసిన విషయాలను గ్రంథస్తం చేసి ఇతరులు చదివి ఆ విషయాలను అర్థం చేసుకునే విధంగా అవకాశం కల్పించడం అనేది ఒక గొప్ప ప్రయత్నమన్నారు. ఈ దిశలో 75 సంవత్సరాల స్వాతంత్యానంతరం పరిపాలనలో అనేకమైనటు వంటి కొత్త ఒరవడులను, విధానాలను రాజ్యాంగ బద్దంగా అమలు చేస్తున్నటు వంటి ఒక ముఖ్యమంత్రి గురించి ప్రస్తుత, భావి తరాలు తెలుసుకునేందుకు రచించిన ఈ పుస్తకం ఎంతో దోహపడుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైనటు వంటి ప్రభుత్వ అధినేత ఆలోచనా ధోరణి, ఈ ప్రభుత్వ హయాంలో అమలు అవుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను భావితరాల వారు తెలుసుకునే అవకాశం ఈ పుస్తకం ద్వారా కలిగిందన్నారు. ఒక వ్యక్తిని అనేక కోణాల్లో పరిశీలించడం అనే విషయం అందరికీ సాధ్యం కాదు, రాష్టాన్ని పాలించే ఒక వ్యక్తి గురించి, అతని విధానాలు, నిర్ణయాలు, సంకల్పం, దాని వెనుక నున్న భావజాలం, రాజ్యాంగబద్ధమైన విషయాలను పట్టుదలతో ప్రజాస్వామ్యంలో అమలుచేస్తున్న ఒక నాయకుని గూర్చి సమగ్రంగా అధ్యయనం చేసిన వారు మాత్రమే గ్రంథస్థం చేయగలరన్నారు. అటువంటి ప్రతిభావంతమైన పనిని డా.తాటికొండ వేణుగోపాల్ రెడ్డి , విజయార్కె చేశారని అభినందించారు.పుస్తక రచయితల్లో ఒకరైన డా.తాటికొండ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో పలు రంగాల్లో వినూత్న సంస్కరణలను అమలు పర్చారని ప్రశంసించారు. విద్య, వైద్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన మార్పులు తీసుకు రావడమే కాకుండా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు పర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న కృషి, ప్రజల అభిప్రాయాలను వివిధ వర్గాల ద్వారా సేకరించిన విషయాలను జోడిస్తూ ఎంతో విశ్లేషణాత్మంగా రచించబడిన ఈ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ బోర్డు మెంబరు చంద్రశేఖర్ రెడ్డి ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భూ తగాదాలకు పరిష్కారం

**భూ రికార్డులను ఆధునీకరిస్తున్నాం**

**భూహక్కులను అందచేసిన సిఎం జగన్**

**చంద్రబాబు హయాంలో పట్టించుకోలేదని విమర్శలు**




తెలంగాణ వీణ, నూజివీడు : దశాబ్దాలుగా భూములపై అనుభవదారులుగా ఉన్న రైతులకు హక్కులు కల్పిస్తున్నామని నూజివీడులో ఏపీ సీఎం జగన్ పేర్కొన్నారు. 27లక్షల 42 వేల ఎకరాలకు సంబంధించి16 లక్షల 21వేల మందికి హక్కులు కల్పించబోతున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో అసైన్డ్ భూములను అత్తగారి సొత్తులా భావించి స్వాధీనం చేసుకునేవారన్నారు. చుక్కల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చంద్రబాబు చేర్చారని జగన్ పేర్కొన్నారు. పెత్తందార్లకు పేదలను పిలవడం నచ్చదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారిగా భూ సర్వే చేస్తున్నామన్నారు. రెండు విడతల సర్వే పూర్తయ్యిందని.. మూడో విడత ప్రారంభించబోతున్నామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములపై దళిత రైతుల రుణాలు మాఫీ చేస్తూ, సర్వ హక్కులు కల్పించబోతున్నామని అన్నారు. లంక భూములు సాగు చేసుకుంటున్న రైతులకు మూడు కేటగిరీలుగా పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని జగన్ వెల్లడిరచారు. రాష్ట్రంలో భూ తగాదాలకు పరిష్కారం చూపిస్తూ, రికార్డులు అప్ డేట్ చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో భూ యాజమాన్య హక్కుల పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,463.82 ఎకరాలను వ్యవసాయం కోసం కొత్తగా 42,307 మందికి డీకేటీ పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు భూముల పంపిణీని ప్రారంభించడం సహా అసైన్డ్ భూములకు యావజమాన్య హక్కులు కల్పించడం, లంక భూములకు పట్టాలు సైతం అందజేశారు. చుక్కల భూములు, షరతులగల పట్టా భూములు, సర్వీస్ ఈనాం భూములను 22 ఏ జావిబితా నుంచి తొలగించడం, భూ కొనుగోలు పథకం కింద ఇచ్చిన భూమివిలపై హక్కుల కల్పన, గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీని సీఎం చేపట్టారు. శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం రాష్ట్రంలో 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. సామాజిక న్యాయాన్ని ఓ విధానంలా అమలు చేస్తున్నామని సీఎం జగన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో భూతగాదాలు పరిష్కారమ య్యేలా వేల మంది సర్వేయర్లతో వేగంగా సర్వే చేయిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. 'మొదటి దశలో 18 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. రెండో దశలో 24.6 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. మొత్తంగా 45 లక్షల ఎకరాల సరిహద్దు అంశాలు పరిష్కరించాం. 4 వేల గ్రామాల్లో రీసర్వే పూర్తైంది. ఆయా గ్రామాల్లో అక్కడి సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. గిరిజన రైతులకు పోడు భూములపై హక్కు కల్పించాం. లంక భూమి సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు కల్పించాం. గ్రామ ఇనామ్ సర్వీస్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించామని వివరించారు. టీడీపీ హయాంలో అన్ని వర్గాలను మోసం చేశారని సీఎం జగన్ ధ్వజమెత్తారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అంతా దోపిడీయే జరిగిందని మండిపడ్డారు. ఆయన ప్రజలకు మంచి చేసి ఎప్పుడూ సీఎం కాలేదని, తొలిసారి వెన్నుపోటు తో, రెండోసారి కార్గిల్ యుద్ధం పుణ్యాన, మూడోసారి రుణమాఫీతో అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. సామాజిక వర్గాలపై చంద్రబాబు అభిప్రాయాన్ని ప్రజలంతా గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం చంద్రబాబుకు లేదని ఎద్దేవా చేశారు. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయని, ఈ సమయంలో తోడేళ్లంతా ఏకమవుతున్నాయని సీఎం జగన్ మండిపడ్డారు. దొంగల ముఠా అంతా ఏకమై,

ప్రతి ఇంటికీ బెంజ్ కారు ఇస్తాం వంటి హామీలిస్తారని, వాటిని నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. 2014లో ఇచ్చిన హామీలు ఏవీ నెరవేరలేదని, చంద్రబాబుకు మేనిఫెస్టోపై కమిట్మెంట్ లేదని దుయ్య బట్టారు. అధికారంలోకి వచ్చాక 2 లక్షల 7 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, ఇళ్ల పట్టాల లబ్దిదారుల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకే ఇచ్చామని జగన్ వివరించారు. అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రజా దీవెనలతో తాము ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, ఎవరితోనూ పొత్తు ఉండదని స్పష్టం చేశారు.

# విద్యార్థులు, తల్లుల జాయింట్ అకౌంట్ తెరచే ప్రక్రియ

**ఈనెల 24వ తేది లోగా**

**పూర్తి చేయండి..**

**జిల్లా కలెక్టర్ ఎస్ ఢల్లీ రావు.**

తెలంగాణ వీణ, విజయవాడ :జిల్లాలోని వివిధ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు 2022-23 విద్యా సంవత్సరమునకు సంబంధించిన జగనన్న విద్యా దీవెన నిధులు పొందేందుకు విద్యార్థి తన తల్లితో బ్యాంకు నందు ఉమ్మడి ఖాతా (జాయింట్ అకౌంట్) తెరచే ప్రక్రియను ఈనెల 24వ తేది లోగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢల్లీరావు అధికారులను ఆదేశించారు.ఈనెల 28వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధులను జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు శుక్రవారం ఎస్టీ, బీసీ, ఇబీసీ తెగలకు సంబంధించి సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ ఢల్లీ రావు టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన లబ్దిని పొందేందుకు విద్యార్థులు బ్యాంకు నందు వారి తల్లితో ఉమ్మడి ఖాతాను ఓపెన్ చేసి ఆయా బ్యాంక్ అకౌంట్ వివరాలను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉందన్నారు. జిల్లాలో 20,536 మంది డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఉమ్మడి ఖాతాను తెరవాల్సి ఉందని, ఎస్సీ వర్గానికి చెందిన విద్యార్థులతో పాటు ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇతర వర్గాల విద్యార్థులు మినహా ఇతర ఎస్టి, బిసి, ఈబీసీ, కాపు, క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులతో తక్షణమే ఉమ్మడి ఖాతాలను ఓపెన్ చేసే విధంగా బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఏదైనా బ్యాంకులో విద్యార్థితో పాటు తల్లికి బ్యాంక్ అకౌంట్ ఉన్నట్లయితే, ఆ విద్యార్థి అకౌంట్ కు తల్లి వివరములు లేదా తల్లి బ్యాంక్ అకౌంట్ కు విద్యార్థి వివరాలు జోడిరచడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అట్టి ఉమ్మడి ఖాతాకు ఎలాంటి డెబిట్ కార్డు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సౌకర్యం ఉండదని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ఉన్న ఉమ్మడి ఖాతాను ఓపెన్ చేయవలసిన విద్యార్థుల వివరాల ఆధారంగా తల్లిదండ్రులకు తెలిపి దరఖాస్తులను బ్యాంకులలో సమర్పించిన అనంతరం విద్యార్థులు పొందిన జాయింట్ అకౌంట్ వివరాలను గ్రామ వార్డు సచివాలయాలలో సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపల్స్ ఆయా కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులందరికీ తెలియజేయాలని కలెక్టర్ డిల్లీరావు అధికారులకు సూచించారు. టెలి కాన్ఫరెన్స్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు యం. విజయభారతి, గిరిజన సంక్షేమ అధికారి యం. రుక్మాంగదయ్య, ఎల్‌డియం కె. ప్రియాంక, గ్రామ వార్డు సచివాలయల ప్రత్యేక అధికారి కె. అనురాధ, నగరపాలక సంస్థ అడిషనల్ కమీషనర్ శకుంతల ఉన్నారు.

## ఎపిలో లా కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం

తెలంగాణ వీణ, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని న్యాయ కళాశాల్లో మూడేళ్లు, ఐదేళ్ల లా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ పక్రియ నవంబరు 17 ప్రారంభమైంది. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు నవంబరు 20 వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ పూర్తయినవారికి నవంబరు 18 నుంచి 22 వరకు ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనున్నారు. ఇక ప్రత్యేక కేటగిరి ధ్రువపత్రాల పరిశీలన 21 సర్టిఫికేట్ల పరిశీలన చేపట్టనున్నారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులు నవంబరు 23 నుంచి 25 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. నవంబరు 26న ఆప్షన్లు మార్చుకునే వెసులుబాటు కల్పించారు. ఆప్షన్లు ఫ్రీజ్ చేసుకున్న అభ్యర్థులకు నవంబరు 28న సీట్లను కేటాయించనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు నవంబరు 29 నుంచి 30లోపు సంబంధిత కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# హైదరాబాద్

## ఇంటర్ కాలేజి టోర్నమెంట్లో హెచ్ జి పిఎం విద్యార్థుల ప్రతిభ





తెలంగాణ వీణ,శామీర్‌పేట: ఇంటర్ కాలేజి టోర్నమెంట్లో శామీర్ పేట్ హెచ్ జి పి ఎం విద్యార్థుల ప్రతిభ చాటారు. ఈ నెల 14,15వ తేదీల్లో హిందు మహా విద్యాలయ కళాశాలలో ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ ఫిన్సింగ్ క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటిల్లో శామీర్ పేట్ లోని హెచ్ జి పి ఎం బి పిఈడి విద్యార్థులు గంగానాయక్ ప్రథమ స్థానం, జి. మహేష్ తృతీయ స్థానం, ఫైల్ విభాగంలో శిరీష 4వ స్థానం, సాధించినట్లు కళాశాల చైర్మన్ షిరుపుద్దీన్ తెలిపారు. వీరు ఈ నెల 23నుండి 26 వరకు మహారాష్ట్రలో జరుగనున్న యూత్ జోన్ పోటిల్లో పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా కళాశాల విద్యార్థి వరుణ్ సాయి , భార్గవి అంబేద్కర్ కళాశాలలో నిర్వహించిన కబడ్డీ పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 19 నుండి 21 వరకు కాకినాడ లో జరిగే సౌత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వాసిం ఫిరన్, ప్రిన్సిపాల్ గోపి, సుధ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం - ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



తెలంగాణవీణ, ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని పార్టీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా ఉప్పల్ కూరగాయల మార్కెట్లో ప్రచారం నిర్వహించి బీజేపీని బలపర్చాలని కోరారు. తన హాయంలోనే మార్కెట్ అభివృద్ధి చేశానని తిరిగిన తనను గెలిపిస్తే మరింతఅభివృద్ధి జరుగుతుందన్నారు. ఉప్పల్ డివిజన్ విజయపురి కాలనీలో మేడ్చల్ జిల్లా మహిళ అధ్యక్షురాలు శిల్పరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ అభ్యర్థి ఎన్వి ఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉప్పల్ లో అభివృద్ధి జరగాలంటే బీజేపీ జెండా ఎగరాలని, అవకాశవాదులను పదవుల కోసం రాజకీయాలు చేసే వారిని నమ్మద్దని, నిత్యం మీ సేవలో ఉండే బీజేపీని గెలిపించాలని అభ్యర్థించారు.

## కాప్రా కందిగూడలో కన్నుల పండువగా నూతన విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం...



తెలంగాణవీణ, కాప్రా ; కాప్రా డివిజన్ కందిగుడలోని అతి పురాతనమైన ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. వెల్దూరి ప్రసాదాచార్యులు గేయ శాస్త్రానుసారం ప్రత్యేక విగ్రహ ప్రతిష్ఠ కత్రువును నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విగ్రహమూర్తుల దాన్యాధివాసం, యాగశాల ప్రవేశం , ప్రత్యేక హోమాది పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ తోరణం, గణపతి పూజ, పుణ్యా వచనము, గోపూజ, దీక్ష కంకరణ ధారణ, యాగశాల ప్రవేశము, పంచగవ్య ప్రాశన, నవగ్రహ వాస్తు సర్వతోభద్ర మండల ఆరాధన, ఉపవేదిక ఆరాధన అఖండ దీప ప్రజ్వలన, బ్రహ్మ కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, గణపతి నవగ్రహ వాస్తు హోమాలు నిర్వహించారు. అనంతరం మహా నైవేద్యం మంత్రపుష్పనీరాజనం తీర్థప్రసాదాలను అందించారు. సాయంత్రం జలాధివాసం, జలాధివాస హోమము సర్వతోభద్ర మండల హోమాలు, మహా నైవేద్యం మంత్రపుష్ప నిరాజనం, తీర్థప్రసాదాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## హైదరాబాద్‌లో ఆధ్యాత్మిక అధ్యయన కేంద్రం

- స్వరూపానందేంద్ర స్వామి
- శేష జీవితాన్ని అక్కడే గడుపుతానన్న స్వామీజీ
- విశాఖ ప్రాంతంలో ఇదే చివరి జన్మోత్సవమని ప్రకటన
- వేడుకగా విశాఖ శారదా పీఠాధిపతుల జన్మోత్సవం



హైదరాబాద్ కోకాపేటలో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక అధ్యయన కేంద్రంగా తీర్చిదిద్దుతామని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి ప్రకటించారు. వచ్చే ఏడాది నుంచి ఆ అధ్యయన కేంద్రంలోనే ఉంటూ ఆదిశంకరుల వారి అద్వైత తత్త్వంపై పరిశోధనలు చేపడతానని స్పష్టం చేసారు. రానున్న జన్మోత్సవం కూడా అక్కడే జరుపుకుంటానని తెలిపారు. విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి జన్మోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి గురువులకు పాద పూజ చేసి భిక్షావందనం సమర్పించారు. పలు ఆలయాల నుండి వచ్చిన పండితులు, అధికారులు పీఠాధిపతులకు మహా ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడారు. తాను సన్యాసం స్వీకరించి 30 సంవత్సరాలు పూర్తయిందని, తెలుగునాట కీర్తి కాంక్ష లేకుండా శంకరాచార్య సంప్రదాయాన్ని అనుసరిస్తూ ఆధ్యాత్మిక విప్లవాన్ని సృష్టించేలా విశాఖ శ్రీ శారదాపీఠాన్ని తీర్చిదిద్దామని చెప్పారు. భారతావని హిందూత్వానికి మాత్రమే వేదిక కాదని, ప్రపంచానికి ఆధ్యాత్మిక వర్సిటీ లాంటిదని అన్నారు. సమాజంలో లౌకిక జ్ఞానం పెరుగుతున్నా ధార్మికమైన ఆధ్యాత్మిక జ్ఞానం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేసారు. ధార్మిక తత్త్వం కనుమరుగు కాకుండా కొందరు బ్రాహ్మణోత్తములు వైదిక సదాచారాల ద్వారా కాపాడుతున్నారని ప్రశంసించారు. ఆదిశంకరుల వారి అద్వైత తత్త్వంపై విదేశాల్లో సైతం అధ్యయనం జరుగుతోందని, దేశంలోను లోతైన అధ్యయనం చేసేందుకు వీలుగా హైదరాబాద్ కోకాపేటలో రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తర్కం, మీమాంస, వ్యాకరణాల్లో పాల్గొంటూ అధ్యయనం చేసే పండితులకు వసతి సదుపాయం కూడా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసారు. కులం, మతం, జాతి చూడకుండా అద్వైత బోధనలు సాగిస్తామని చెప్పారు. తాను అధ్యయన కేంద్రంలోనే ఉంటూ పరిశోధనల్లో పాల్గొంటానని స్పష్టం చేసారు. ఇందుకోసం పీఠం బాధ్యతలను వచ్చే ఏడాది జన్మోత్సవంలో ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామికి అప్పగిస్తానని చెప్పారు. విద్యాధికుడు అయిన స్వాత్మానందేంద్ర స్వామి ధర్మ పరిరక్షణ బాధ్యతలను చూసుకుంటారని వివరించారు. విశాఖ ప్రాంతంలో తనకు ఇదే ఆఖరి జన్మోత్సవం అవుతుందని, వచ్చే ఏడాది షష్టిపూర్తి కార్యక్రమాన్ని అధ్యయన కేంద్రం వేదికగానే చేసుకుంటానని అన్నారు.




## ఏఎస్ రావు నగర్ ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు...

**రోడ్లపైనే వాహనాల అక్రమ పార్కింగ్.... ట్రాఫిక్ ఇక్కట్లు... పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు**

తెలంగాణవీణ, కాప్రా; కాప్రా సర్కిల్ పరిధిలో నిఏఎస్ రావు నగర్ డివిజన్ ప్రధాన రహదారులపై అడ్డగోలుగా వాహనాలు పార్కింగ్ చేయడంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. వాణిజ్య సముదాయాల భవనాల వద్ద విచ్చల విడిగా వాహనాలు నిలపడంతో వచ్చిపోయే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా రాధిక చౌరస్తా నుంచి సైనిక్ పురి వైపు రహదారులకు ఇరువైపుల సరైన పార్కింగ్ సదుపాయాలు లేకపోవటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎఎస్ రావునగర్ ఫిస్తాహౌస్ సమీపంలోని చౌరస్తా వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ స్తంభించిపోవటంతో ప్రయాణికులు, వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడి భవనం వద్ద ఫిస్మా హౌజ్ కు వచ్చి వినియోగదారులు వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. భవన సముదాయంలో సరైన పార్కింగ్ సదుపాయాలు లేకపోవటమే ప్రధాన కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా పార్కింగ్ కు కేటాయించాల్సిన స్థలంలో వాణిజ్య సముదాయలను ఏర్పాటు చేయటంతో ట్రాఫిక్ సమస్య జఠిలమైతుందనే విమర్శలున్నాయి. అసలే అంతంతమాత్రంగా ఉన్న రోడ్లకు తొడుగా సెల్లార్ లో ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేసినా ఇటు మున్సిపల్ అధికారులు గానీ, అటు ట్రాఫిక్ పోలీసులుగానీ పట్టించుకోవటం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. నిత్యం పిస్తా హౌస్ వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు నానా ఇక్కట్లకు గురవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ లో ఏర్పాటు చేసిన శవర్మ ఫుడ్ కౌంటర్ ఏర్పాటు చేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికైన ట్రాఫిక్ పోలీసులు,సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..



తెలంగాణవీణ, కాప్రా ; ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మీర్పేట్ హెచ్ బీ కాలనీడివిజన్ లోని పలు కాలనీల్లో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తోన్నారు. బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ గడప గడపకు ప్రచారం చేశారు. కాలనీవాసులను అప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ, బీఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. కాలనీవాసులు ఆసరా పెన్షన్, షాది ముబారక్ లాంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కాలనీవాసుల నుండి వచ్చే ఆదరణ చాలా సంతోషాన్ని ఇస్తున్నాయని తెలిపారు. బస్తీ దావాఖన సేవలు, ఉచిత మందులు దేశానికే గర్వకారణం అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం, పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం, ఆసరా పించన్, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ రూ.400/- లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి, ప్రతి ఇంటికీ రూ.15 లక్షల వరకు ఆరోగ్య భీమా ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ఉన్నాయని, అభివృద్ధి, సంక్షేమ పథకాలే మా అస్త్రాలుగా ముందుకు వెళ్తామని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆదరణ, ఆశీర్వాదంతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని దానికీ తగిన విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ నాయకులు సుఖేందర్ రెడ్డి, ముత్యంరెడ్డి, దేవేందర్, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, కాళిదాసు, నవీన్, యాదిరెడ్డి మరియు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేద్దాం... బిఆర్ఎస్ అభ్యర్థి మర్రిని గెలిపిద్దాం

**మల్కాజిగిరి చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి రాజు**



తెలంగాణవీణ ,మల్కాజగిరి : బిఆర్ఎస్ ప్రభుత్వం లో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మల్కాజిగిరి లోని ప్రతి కుటుంబంకు చేరాయని ప్రతి ఒక్కరు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి, మల్కాజిగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపిద్దామని మల్కాజిగిరి చికెన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు జి రాజు అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి చికెన్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేటర్ మురుగేష్, ఉద్యమకారుడు జేపీసీ వెంకన్న ల తో కలిసి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మిర్జాలగూడ నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు ర్యాలీ గా వచ్చి మల్కాజిగిరిలోని చికెన్ షాప్స్ ఓనర్స్ ను కలుస్తు, కరపత్రాలను పంపిణీ చేస్తూ, స్టిక్కర్ లను అంటిస్తూ ప్రచారము ను నిర్వహించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లోని పథకాలు ప్రతి పేదవారికి ఉపయోగపడే రకంగా ఉన్నాయ ని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి, మర్రి రాజశేఖర్ రెడ్డి అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. చికెన్ షాప్స్ సభ్యులు విజ య్, యాప్రాల్ శ్రీనివాసరెడ్డి, నరేష్, కొం డల్, తిరుపతి రెడ్డి, ఖాసీం భాయ్, కన్నా, శ్యాంబాయ్,రాజేష్, పాల్గొన్నారు.

## బండారు లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపిన కాపు కులాల ఐక్యవేదిక...



తెలంగాణవీణ, ఉప్పల్ ; ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి కాపు కులాల ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కాపు సంఘ భవనంలో అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు కులాల ఐక్యవేదిక సమావేశానికి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో 40వేల ఓటర్లు ఉన్న కాపులు, తమ సామాజిక వర్గానికి ఒక ఫంక్షన్ హాలు ఏర్పాటు చెయ్యాలని, రాజకీయంగా తమకు ప్రాధాన్యత కల్పించాలని, వంగవీటి మోహనరంగా రావు స్ఫూర్తితో బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనకు సంపూర్ణ మద్దతిచ్చిన కాపులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, కెసిఆర్ కాపుల కమ్యూనిటీ హాల్ కోసం హైటెక్ సిటీలో 7ఎకరాల స్థలాన్ని కేటాయించారని గుర్తుచేశారు. కాపులకు రాజకీయంగా ప్రాధాన్యత ఉంటుందని హామీనిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు సీఎం కేసీఆర్ గారితో మాట్లాడి 40 కోట్ల నిధులు మంజూరు చేపించానని, ఉప్పల్ నియోజకవర్గానికి 100పడకల ఆసుపత్రి తీసుకొచ్చానన్నారు. ఈ సమావేశంలో సోమశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ దాసరి ప్రసాద్, కోశాధికారి వి.నాగు మాజీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు , కాపు కులాల పెద్దలు, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పి. పావని రెడ్డి, గొల్లూరి అంజయ్య, మరియు ఏ. వి.ఆర్ దత్తు, శంకర్ బాబు, నానాజీ, రామ్మోహన్, సత్యనారాయణ, శ్రీనివాస్, లక్ష్మీకాంతయ్య, నాగన్న, మధుసూదన్, లక్ష్మీనారాయణ, మురళి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

తెలంగాణవీణ, కీసర ; మేడ్చల్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు సుమేష్ దీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే రానున్న ఎన్నికల్లో గెలిపించాని కోరారు. బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకుంటున్నారన్నారు.



## చైనాలో భారీ అగ్ని ప్రమాదం



తెలంగాణవీణ, కాప్రా ; చైనాలోని షాంగ్జి ప్రావిన్స్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో 26 మంది చనిపోగా మరో 38 మంది గాయపడ్డారు. లియులింగ్ నగరంలోని లిషి ప్రాంతంలో గురువా రం ఉదయం 6.50 గంటలకు ఘటన చోటుచేసుకుంది.బొగ్గు గని కంపెనీకి చెందిన అయిదంత స్తుల భవనంలోని రెండో అంతస్తులో మొదలైన మంటలు భవనమంతటికీ వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. అగ్ని మాపక సిబ్బంది శ్రమించి మంటలను మధ్యాహ్నం 1.45కి అదుపులోకి తెచ్చారని చెప్పారు. చైనాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి. భద్ర తా ప్రమాణాలను పట్టించుకోకపోవడం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే వీటికి కారణమని చెబుతున్నారు.

## రిటైర్మెంట్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత



తెలంగాణవీణ, కాప్రా ; ఇటీవల కాలంలో భారతీయులు విశ్రాంతి జీవనం గురించి ఎక్కువగా ఆలోచిస్తున్నారు. అందుకు తగిన విధంగా రిటైర్మెంట్ ప్లాన్లు సిద్ధం చేసుకుంటున్నారు. గతంలో దీనికి పెద్దగా ప్రాధాన్యం ఉండేది కాదు. కానీ, పీజీఐఎం ఇడియా నిర్వహించిన 'రిటైర్మెంట్ రెడీనెస్ సర్వే, 2023' పరిశీలిస్తే ఈ విషయంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. సర్వేలో పాల్గొన్న వారిలో 67 శాతం మంది తాము రిటైర్మెంట్ ప్రణాళిక కలిగి ఉన్న ట్టు చెప్పడం గమనార్హం. 2020లో నిర్వహించిన సర్వేలో వ్యక్తుల ఆర్థిక ప్రాధాన్య తల్లో రిటైర్మెంట్ కు 8వ స్థానం ఉంటే , అది ఈ ఏడా ది సర్వేలో 6వ స్థానానికి చేరుకుంది. రిటైర్మెట్ అనేది కుటుంబ బాధ్యతల్లో భాగమని గతంలో భావించేవారు. కానీ, కొన్నేళ్ల కాలంలో దీనికి నిర్వచనంలో మార్పు వచ్చింది. వ్యక్తిగత సరక్షణ, స్వీ య గుర్తింపునకు రిటైర్మెంట్‌ను కీలకంగా ఇప్పుడు ఎక్కువ మంది భావిస్తున్నారు. తమ కోరికల వి షయంలో రాజీ పడకుండా ఆర్థిక అంశాలపై నియంత్రణను కోకుంటున్నారు. 'కరోనా మహమ్మారి కొన్ని ముఖ్యమైన అశాలను ప్రభావితం చేసినట్టు కనిపిస్తోంది. స్వీయ గుర్తింపు, స్వీయ సంరక్షణ, స్వీయ విలువ అనేవి కుటుంబ బాధ్యతల నిర్వహణతోపాటు వ్యక్తుల ప్రాధాన్య అంశాలుగా అవత రించాయి'అని పీజీఐఎం మ్యూచువల్ ఫండ్ సీఈవో అజిత్ మీనన్ పేర్కొన్నారు.సర్వేలోని అంశా లు రూ. 20`50వేల మధ్య ఆదాయం కలిగిన వారిలో, రిటైర్మెంట్ ప్రణాళిక కలిగిన వారు 2020లో 49 శాతంగా ఉంటే.. 2023 సర్వే నాటికి 67 శాతానికి పెరిగారు. రిటైర్మెంట్ కోసం మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. 2020 నాటికి రిటైర్మెంట్ ప్రణాళిక కలిగిన వారిలో 14 శాతం మందే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతుంటే, తాజాగా అది 24 శాతానికి పె రిగింది. పదవీ విరమణ తర్వాత జీవనానికి పెద్ద మొత్తంలో నిధి అవసరమని ఎక్కువ మంది అర్థం చేసుకుంటున్నారు. 2020లో సగటున రూ.50 లక్షలకు ప్రణాళిక రూపొందించుకుంటుంటే, అది రూ. 73.44 లక్షలకు పెరిగింది. కరోనా మహమ్మారి మిగిల్చిన జ్ఞాపకాల నేపథ్యంలో మరింతగా ఇన్వెస్ట్ చేస్తూ, ఆర్థిక భద్రత కల్పించుకోవాల్సిన అవసరాన్ని మూడిరట రెండొంతుల మంది గుర్తిస్తున్నా రు. ఆర్థిక ప్రణాళిక కలిగిన వారిలో 50 శాతం మంది పదవీ విరమణ తర్వాత ఆర్థిక మదగమనం ఏర్ప డితే ఎలా అన్న ఆందోళనతో ఉన్నారు. రిటైర్మెంట్ తర్వాత ద్రవ్యోల్బణం, ఆరోగ్యం, జీవన వ్య యం ఆందోళన కలిగించే ఇతర అంశాలుగా ఉన్నాయి. ద్రవ్యోల్బణం గురించి 56 శాతం మంది ఆందోళన వ్యక్తం చేశారు.

### సహారా ఇష్యూ కొనసాగుతుందని

## స్పష్టం చేసిన సెబీ

తెలంగాణవీణ, కాప్రా ; గ్రూప్ వ్యవస్థాపకుడు సుబ్రతా రాయ్ మరణించినప్పటికీ సహా రా అంశం కొనసాగనున్నట్లు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి బుచ్ పేర్కొన్నారు. అనారోగ్య కారణాలతో 75ఏళ్ల రాయ్ మంగళవారం కన్ను మూసిన సంగతి తెలిసిందే. సహారా అంశం కంపెనీకి సంబంధించినదని, వ్యక్తులతో సంబంధం లేకుండా ఈ ఇష్యూ కొనసాగుతుందని తెలియజేశారు. ఫిక్కీ ఇక్కడ నిర్వహించిన ఒక సదస్సు సందర్భంగా విలేకరు లకు బుచ్ ఈ విషయాలు వెల్లడిరచారు. సహారా ఇన్వెస్టర్లకు వాపసు చేయాల్సిన రూ. 25,000 కోట్లు సెబీ ప్రత్యేక ఖాతాల్లోనే ఉండగా, రాయ్ మరణించిన నేపథ్యంలో బుచ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆధారాలున్న ఇన్వెస్టర్ల క్లయిములకు అనుగుణంగా సుప్రీం కోర్టు నియమిత కమిటీ సొమ్ములు వాపసు చేస్తున్నట్లు బుచ్ తెలియజేశారు. వివరాల్లోకి వెడితే.. సహారా గ్రూప్‌లో భాగమైన సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేష న్(ఎస్ఐ ఆర్ఈ సీఎ), సహారా హౌసింగ్ కార్పొరేషన్ సంస్థ లు .. ఓఎఫ్‌సీడీల (డిబెంచర్లు) ద్వారా 2007?08లో ఇన్వెస్టర్ల నుంచి నిధులను సేకరించడం వివాదాస్పదమైంది. దీనితో పోంజీ స్కీముల ఆరోపణల మీద సహారా గ్రూప్ 2010 నుంచి సమస్యల్లో చిక్కుకుంది. ఆపై 2014లో సుప్రీం కోర్టు ఆదేశా ల మేరకు రాయ్‌ను అరెస్ట్ చేశారు. గ్రూప్ కంపెనీలు రెండిరటికి సంబంధించి ఇన్వెస్టర్లకు రూ. 20,000 కోట్లు వాపస్ చేయక పోవడంతోపాటు .. కోర్టుముందు హాజరుకావడంలో విఫలం చెందడంతో రాయ్ అరెస్ట్ అయ్యారు. తదుపరి రాయ్ బెయిల్ పొందినప్పటి కీ గ్రూప్ కంపెనీల సమస్యలు కొనసాగాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లకు రిఫండ్ చేయడానికి, న్యాయస్థానం ఆదేశాల మేరకు సెబీ ప్రత్యేక ఖాతాల్లోకి సహారా గ్రూప్ రూ. 24,000 కోట్లు జమ చేసింది.

# కాంగ్రెస్ గూటికి చేరిన రాములమ్మ

**ఖర్గే సమక్షంలో పార్టీలో చేరిక కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ అధ్యక్షుడు**



తెలంగాణవీణ, కాప్రా ; మాజీ ఎంపీ విజయశాంతి తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. గాంధీభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో విజయశాంతి కాంగ్రెస్‌లో చేరారు. రాములమ్మకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ ఎంపీ సీటు హామీతో విజయశాంతి హస్తం పార్టీలో చేరినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలే బీజేపీకి రాజీనామా చేసిన ఆమె గత కొంత కాలంగా కమలం పార్టీలో ఆమె అంటీముట్టనట్టుగా వ్యవహరించారు. అసంతృప్తి నేతలతో రహస్య సమావేశాలు కూడా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగానే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంటకస్వామి కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. అదే సమయంలో రాములమ్మ కూడా చెయ్యి పార్టీలోకి వెళ్లిపోతారని ప్రచారం నడిచింది. మొత్తం మీద ఎంపీ సీటు హామీ మేరకు కాంగ్రెస్‌లో చేరినట్లు సమాచారం. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు విజయశాంతి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్‌లో నడుస్తోంది. ప్రధాన పార్టీలతో పాటు ఆయా పార్టీలు క్యాంపెయిన్ ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో విజయశాంతికి కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతలు అప్పగిస్తుందో వేచి చూడాలి. తాజాగా కాంగ్రెస్ మేనిఫెస్టోను కూడా ఖర్గే శుక్రవారం విడుదల చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాములమ్మకు మళ్లీ ప్రచార బాధ్యతలు అప్పగిస్తుందో.. లేదంటే ఇంకెలా ఉపయోగించుకుంటుందో వేచి చూడాలి.భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన ఒక్క రోజునే మాజీ ఎంపీ విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఎన్నికల మేనిఫెస్టో విడుదల కార్యక్రమం కోసం హైదరాబాద్ వచ్చిన మల్లిఖార్జున్ ఖర్గేను ఆయన బస చేసిన హోటల్‌లో విజయశాంతి కలిశారు. అక్కడే పార్టీలో చేరిపోయారు. ఆమె రాహుల్ సమక్షంలో పార్టీలో చేరుతారని అనుకున్నారు. కానీ అధికారికంగా పార్టీ అధ్యక్షుడి సమక్షంలో చేరాలి కాబట్టి ఖర్గే తో కండువా కప్పించుకన్నారు. తర్వాత రాహుల్ గాంధీని కలిసే అవకాశం ఉంది. గతంలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి బీజేపీలోకి వెళ్లారు. కానీ కొన్ని రాజకీయ కారణాల దృష్ట్యా విజయశాంతి బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీ కార్యక్రమాల్లో కూడా ఆమె పాల్గొనలేదు. బుధవారం ఈమె బీజేపీకి రాజీనామా చేశారు. మొదట బీజేపీ నుంచే తన రాజకీయ జీవితం ప్రారంభించారు. తర్వాత తల్లి తెలంగాణ అనే సొంత పార్టీ పెట్టుకున్నారు. కేసీఆర్ ఆహ్వానించడంతో బీఆర్ఎస్ లో చేరారు. ఆ పార్టీ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలిచారు. తెలంగాణ ఏర్పాటు ప్రకటన కాంగ్రెస్ చేయడంతో 2014లో కాంగ్రెస్ లో చేరారు. ఆమెకు కాంగ్రెస్ తరపున మెదక్ అసెంబ్లీ టిక్కెట్ కేటాయించారు. కానీ అక్కడ గెలవలేదు. అప్పటి నుంచి యాక్టివ్ పాలిటిక్స్ కు దూరం అయ్యారు. మళ్లీ 2019లో బీజేపీలో చేరారు. కానీ ఎన్నికలు దగ్గరకు వచ్చే సరికి మళ్లీ కాంగ్రెస్ గూటికే చేరుకున్నారు. బీజేపీలో ప్రాధాన్యం దక్కకపోవడమే కాకుండా.. ఆ పార్టీ బీఆర్ఎస్ పై పోరాడటం లేదని.. బీఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారన్న అభిప్రాయంతో ఆమె పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో చాలా మంది ఇలా బీజేపీలో చేరిన నేతలు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మెదక్ ఎంపీ సీటు ఇవ్వడంతో పాటు పార్టీలోనూ ప్రాధాన్యం కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇవ్వడంతో మళ్లీ ఆ పార్టీలో చేరిపోయినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ తరపున ఆమె ప్రచారం నిర్వహించే అవకాశం ఉంది. విజయశాంతి బీజేపీకి రాజీనామా చేయడంపై ఆ పార్టీ నేతలు ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. ఆమె బీజేపీలో చేరారనే కానీ.. ఎప్పుడూ యాక్టివ్ గా లేరని.. కీలక సమయాల్లో పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేసి.. మరింత నష్టం కలుగ చేశారని అంటున్నారు. ఆమె పార్టీ మారిపోతారని తెలిసినా బుజ్జగించేందుకు సీనియర్ నేతలు ఎవరూ ఆసక్తి చూపలేదు. అదే సమయంలో ఆమెకు ఎన్నికల ప్రచార బాధ్యతలు కూడా ఇవ్వలేదు. అంటే బీజేపీ కూడా ఆమె పార్టీ మారిపోతారని ముందుగానే అంచనాకు వచ్చి పట్టించుకోవడం మానేసినట్లుగా చెబుతున్నారు.

# అసక్తిని రేపుతోన్న మహిళా అభ్యర్థులు వీరే!









తెలంగాణవీణ, కాప్రా ; తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఈసారి మూడు ప్రధాన పార్టీల నుంచి 33 మంది



అభ్యర్థులు పోటీలో ఉన్నారు. బీఆర్ఎస్ 8 మందిని నిలపగా, కాంగ్రెస్ 11 మందిని బరిలో దించింది. బీజేపీ, జనసేన కూటమి నుంచి 14 మంది మహిళలు పోటీ పడుతున్నా రు. బీజేపీ నుంచి 13, జనసేన నుంచి ఒక మహిళా అభ్యర్థి ఈ అసెంబ్లీ ఎన్నికలలో పోటీపడుతు న్నారు. ప్రధాన పార్టీల నుంచి పోటీలో ఉన్న 33 మంది మహిళలలో ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు గా, మంత్రులుగా అనుభవం ఉన్నవారు కాగా మరికొందరు కొత్తవారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ) స్థానం నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ మహిళలకే టికెట్లు ఇచ్చాయి. ఎస్టీ నియోజకవర్గం ములుగులోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి మహిళా అభ్యర్థులే పోటీలో ఉన్నారు. బోగ శ్రావణి: ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని జగిత్యాల నియోజకవర్గంలో బీజేపీ నుంచి పోటీ చేస్తున్న 32 ఏళ్ల బోగ శ్రావణికి రాజకీయ నేపథ్యం ఉంది. బీఆర్ఎస్‌లో ఉంటూ జగిత్యాల మున్సిపాలిటీలో కౌన్సిల ర్‌గా గెలిచి మున్సిపల్ ఛైర్మన్ అయ్యారు. అయితే, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై వివిధ ఆరోపణలు చేస్తూ ఈ ఏడాది ప్రారంభంలో ఆమె బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరా రు. బీజేపీ ఆమెకు టికెట్ ఇవ్వడంతో ప్రస్తుత ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. బీడీఎస్ (బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సైన్స్) చదువుకున్న ఆమె రాజకీయాలను ప్రధాన వృత్తిగా స్వీకరించారు. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. జగిత్యాలలో బీఆర్ఎస్ నుంచి సిటింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పోటీ పడుతున్నారు.

**సరిత తిరుపతయ్య:**

గద్వాల అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న 40 ఏళ్ల సరిత తిరుపతయ్యకు ఇప్పటికే రాజకీయ అనుభవం ఉంది. అయితే, శాసనసభకు పోటీ చేయడం ఇదే తొలిసారి. కొద్ది నెలల కిందట వరకు బీఆర్ఎస్‌లో ఉన్న ఆమె జోగులాంబ గద్వాల జిల్లాలో జడ్పీటీసీ ఎన్నికలలో పోటీ చేసి తొలి ప్రయత్నంలోనే గెలిచిన ఆమె అనూహ్యంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ కూడా అయ్యా రు. అయితే, శాసనసభ ఎన్నికలకు కొద్ది నెలల ముందు జులైలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుత ఎన్నికలలో కాంగ్రెస్ నుంచి టికెట్ సంపాదించి పోటీలో నిలిచారు. సరిత హైదరాబాద్‌లోని నాంపల్లిలో మైక్రోబయాలజీలో బీఎస్సీ చదివారు. గద్వాలలో 1999లో గట్టు భీముడు మినహా ఇటీ వల కాలంలో రెడ్డి సామాజికవర్గ నేతలే గెలుస్తూ వస్తున్నారు. అయితే, ఈసారి మాత్రం ప్రధాన పార్టీలలో బీఆర్ఎస్ మినహా మిగతా రెండు పార్టీలూ బీసీలకు అవకాశం ఇచ్చాయి. బీఆర్ఎస్ నుంచి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పోటీ చేస్తుండగా కాంగ్రెస్ నుంచి కురుమ సామాజికవర్గ నేత సరిత తిరుపతయ్య, బీజేపీ నుంచి బీసీ అభ్యర్థి బోయ శివ పోటీలో ఉన్నారు. ఇక్కడ బీజేపీ నేత డీకే అరుణ తాను పోటీలో ఉండబోనని, బీసీలకు టికెట్ ఇవ్వాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరి పోటీ నుంచి తప్పుకొన్నారు.

**యశస్విని రెడ్డి:**

పాలకుర్తి శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేస్తున్న 26 ఏళ్ల మామిడాల యశస్విని రెడ్డికి రాజకీయ అనుభవం ఏమీ లేదు. ఆమె అత్త రెడ్డి అమెరికాలో రియల్ ఎస్టేట్ వ్యాపా రిగా పేరు సంపాదించారు. ఈ ఎన్నికలలో ర[illegible]న్సీ రెడ్డి కాంగ్రెస్ టికెట్ ఆశించినా ఆమెకు భారత పౌరసత్వం రాకపోవడంతో టికెట్ దక్కలేదు. దీంతో ఆమె కోడలు యశస్విని రెడ్డికి టికెట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. యశస్విని భర్త రాజ మోహన్ రెడ్డి కూడా అమెరికాలోనే ఉంటారు. ఆయనకు కూడా భారత పౌరసత్వం లేదు. యశస్విని హైదరాబాద్‌లో బీటెక్ చదువుకున్నారు. వివాహమైన తరువాత భర్తతో అమెరికా వెళ్లినప్పటికీ మళ్లీ కొన్నాళ్లుగా తెలంగాణలోనే ఉంటున్నారు.ప్రస్తుత ఎన్నికలలో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆమె నామేషన్ చెల్లదంటూ ఫిర్యాదులు వచ్చాయి. అధికారులు ఆమె నామినేషన్ పరశీలించి నిబంధనల ప్రకారం ఉందంటూ ఆమోదించడంతో బరిలో నిలిచారామె. పాలకుర్తిలో బీఆర్ఎస్ నుంచి మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు పోటీలో ఉండగా బీజేపీ నుంచి లేగ రామ్మోహన్ రెడ్డి పోటీలో ఉన్నారు. రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న ఎర్రబెల్లి దయాకర రా వుతో పోటీ పడుతుండడంతో ఈ యువతి ఇప్పుడు ఆ నియోజకవర్గంలో అందరిలో ఆసక్తి కలిగిస్తున్నారు.

**లాస్య నందిత:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో పాలక బీఆర్ఎస్ పార్టీ 36 ఏళ్ల లాస్య నందితను పోటీలో నిలిపింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఉంటూ బీఆర్ఎస్ నేత సాయన్న మరణించడంతో ఆయన కుమార్తె లాస్య నందితకు పార్టీ అవకాశం ఇచ్చింది. లాస్య నందిత ఇంతకుముందు ఒకసారి జీహెచ్ఎంసీ కార్పొరేటర్‌గా గెలిచారు. ఇంకో ప్రయత్నంలో ఓటమి పాలయ్యారు. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న నందిత హైదరాబాద్‌లోనే పుట్టి పెరగడం, కార్పొరేటర్‌గా పనిచేయడంతో నియోజకవర్గంలో చాలామందికి పరిచితురాలే.

**వెన్నెల గద్దర్:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 43 ఏళ్ల జీవీ వెన్నెల పోటీ చేస్తున్నారు. ఇటీవల మరణించిన విప్లవ గాయకుడు గద్దర్ కుమార్తె ఈమె. విద్యాసంస్థను నడుపుతున్న ఈమెకు ప్రత్యక్ష రాజకీయాలలో అనుభవం లేదు. ప్రత్యక్ష ఎన్నికలలో పోటీ చేయడం కూడా ఇదే తొలిసారి. ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేసిన ఈమె విద్యారంగంలో పనిచేస్తు న్నారు. తండ్రి మరణం తరువాత కాంగ్రెస్ పార్టీ నుంచి అవకాశం రావడంతో ఎన్నికలలో పోటీ చేస్తున్నారు

**.బడే నాగజ్యోతి:**

ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ 29 ఏళ్ల బడే నాగజ్యోతికి అవకాశం కల్పించింది. శాస నసభ ఎన్నికలలో తొలిసారి పోటీ చేస్తున్నప్పటికీ నాగజ్యోతికి రాజకీయ అనుభవం ఇప్పటికే ఉంది. 2019లో ఆమె తొలిసారి సర్పంచిగా గెలిచి రాజకీయాలలో అడుగుపెట్టారు. అనంతరం తాడ్వాయి నుంచి జడ్పీటీసీ సభ్యురాలిగా గెలిచి ములుగు జిల్లాలో జడ్పీ వైస్ ఛైర్మన్‌గా పని చేశారు. కొద్దినెలల కిందట ములుగు జడ్పీ ఛైర్మన్ మరణించడంతో నాగజ్యోతి ఇంచార్జ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

నాగజ్యోతి కాకతీయ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ బోటనీ చదివారు, బీ.ఈడీ కూడా పూర్తి చేశారు. నాగజ్యోతి తల్లిదండ్రులు ఇద్దరూ మావోయిస్ట్ పార్టీలో పనిచేశారు. ములుగు నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత ధనసరి అనసూయ అలియాస్ సీతక్కది మావోయిస్ట్ నేపథ్యమే. ప్రస్తుత ఎన్నికలలో సీతక్క మరోసారి ములుగు నుంచి పోటీ చేస్తున్నారు.

**రాణి రుద్రమ రెడ్డి:**

సిరిసిల్లలో బీజేపీ అభ్యర్థిగా ఎన్నికలలో పోటీ చేస్తున్న 43 ఏళ్ల రాణి రుద్రమ గతంలోనూ ఎన్నికల లో పోటీ చేశారు. జర్నలిస్ట్‌గా పనిచేసిన ఆమె అనంతరం రాజకీయాలలోకి వచ్చారు. యువ తెలం గాణ అనే పార్టీని స్థాపించారు. అనంతరం బీజేపీలో చేరారు. ఎంసీఏ, ఎంసీజే చదువుకున్న ఆమె ప్రస్తుత ఎన్నికలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పోటీ చేస్తున్నారు.

**చందుపట్ల కీర్తి రెడ్డి:**

భూపాలపల్లిలో బీజేపీ నుంచి పోటీ చేస్తున్న 42 ఏళ్ల చందుపట్ల కీర్తి రెడ్డి కుటుంబం సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉంది. ఆమె మాజీ ఎంపీ చందుపట్ల జంగారెడ్డి కోడలు. 2018 ఎన్నికలలోనూ ఆమె బీజేపీ నుంచి భూపాలపల్లిలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఫిజియో థెరపీలో బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తిచేసిన కీర్తి రెడ్డి ప్రస్తుత ఎన్నికలలో మరోసారి తలపడుతున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి గండ్ర వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ నుంచి గండ్ర సత్యనారాయణ పోటీ చేస్తున్నారు.

మొత్తం మీద కాంగ్రెస్ మహిళా అభ్యర్థులను చూస్తే.. ఈ పార్టీ మొత్తం 11 మంది మహిళలకు అవకాశమిచ్చింది. అందులో నలుగురు హైదరాబాద్‌లోని నియోజకవర్గాల నుంచి పోటీలో ఉన్నారు. మూడు ఎస్సీ నియోజకవర్గాలు, ఒక ఎస్టీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు అవకాశం ఇచ్చింది. హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్ నియోజకవర్గంలో విజయారెడ్డి, సనత్ నగర్ నుంచి కోట నీలిమ, గోషా మహల్‌లో మొగిలి సునీత, సికింద్రాబాద్ కంటోన్మెంట్(ఎస్సీ) స్థానంలో జీవీ వెన్నెలను పోటీలో నిలిపింది. వీరు కాకుండా గద్వాలలో సరిత తిరుపతయ్య, కోదాలలో నలమాద పద్మావతి రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్(ఎస్సీ) స్థానంలో సింగపురం ఇందిర, పాలకుర్తిలో మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ ఈస్ట్‌లో కొండా సురేఖ, ములుగు(ఎస్టీ)లో సీతక్క, సత్తుపల్లి(ఎస్సీ) స్థానంలో మట్టా రాగమయి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్నారు. మరోవైపు, బీజేపీ మొత్తం 13 మంది మహిళలను పోటీలో నిలిపింది. బీజేపీతో పొత్తు ఉన్న జనసేన ఒక స్థానంలో మహిళకు అవకాశం కల్పించింది. నిజానికి బీజేపీ తొలుత 14 మందికి అవకాశం ఇచ్చినా అందులో వేములవాడ స్థానం నుంచి టికెట్ ప్రకటించిన మహిళా అభ్యర్థి తుల ఉమ స్థానంలో చెన్నమనేని వికాస్ రావుకు చివరి నిమిషంలో బీ ఫారం ఇవ్వడంతో ఆ పార్టీ నుంచి 13 మంది మహిళలే పోటీలో ఉన్నారు. బీజేపీ బాల్కొండలో ఏలేటి అన్నపూర్ణ, జుక్కల్(ఎస్సీ) నుంచి అరుణతార, జగిత్యాలలో బోగ శ్రావణి, రామగుండంలో కందుల సంధ్యారాణి, చొప్పదండి(ఎస్సీ)లో బొడిగె శోభ, సిరిసిల్లలో రాణి రుద్రమ రెడ్డి, చార్మినార్‌లో మేఘారాణి, ఆలంపూర్(ఎస్సీ)లో మేరమ్మ, నాగార్జునసాగర్‌లో కంకణాల నివేదిత రెడ్డి, హుజూర్‌నగర్‌లో చల్లా శ్రీలత రెడ్డి, డోర్నకల్(ఎస్టీ)లో భూక్యా సంగీత, వరంగల్ వెస్ట్ స్థానంలో రావు పద్మ, భూపాలపల్లిలో చందుపట్ల కీర్తిరెడ్డిని పోటీలో నిలిపింది. దీంతో పాటు బీజేపీతో కలిసి పోటీ చేస్తున్న జనసేన అశ్వారావుపేట (ఎస్టీ) స్థానంలో ఉమాదేవికి టికెట్ ఇచ్చింది. బీజేపీ, జనసేనలు మొత్తంగా మూడు ఎస్సీ, రెండు ఎస్టీ నియోజకవర్గాలలో మహిళలకు అవకాశం ఇచ్చాయి.

ఇక అధికార పార్టీ బీఆర్ఎస్ మొత్తం 8 మంది మహిళలకు అవకాశం ఇచ్చింది. అందులో ఒకరు ఎస్సీ మహిళ కాగా ఇద్దరు ఎస్టీ మహిళలు. ఆసిఫాబాద్(ఎస్టీ) స్థానంలో కోవ లక్ష్మి, నర్సాపూర్‌లో సునీత లక్ష్మారెడ్డి, మెదక్‌లో పద్మ దేవేందర్ రెడ్డి, మహేశ్వరంలో సబిత ఇంద్రారెడ్డి, కంటోన్మెంట్(ఎస్సీ) స్థానంలో లాస్య నందిత, ఆలేరులో గొంగడి సునీత, ఇల్లందు(ఎస్టీ) స్థానంలో బానోత్ హరిప్రియ, ములుగు ఎస్టీ స్థానంలో బడే నాగజ్యోతి బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు అసెంబ్లీలో అడుగుపెడతారో డిసెంబర్ 3న తెలుస్తుంది!!

**కోట నీలిమ:**

హైదరాబాద్ నగరంలోని సనత్ నగర్ నియోజకవర్గంలో మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌తో తలపడుతున్నారు 52 ఏళ్ల కోట నీలిమ. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న నీలిమ చాలాకాలంగా ఆ పార్టీ కోసం పనిచేస్తున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు పవన్ ఖేడా ఈమె భర్త. జర్నలిస్ట్, రచయిత్రి అయిన నీలిమ ఢిల్లీ యూనివర్సిటీ నుంచి రాజనీతి శాస్త్రంలో పీహెచ్ చేశారు. ప్రస్తుత ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డిలతో నీలిమ పోటీ పడుతున్నారు.



# అది నా చిన్నప్పటి కల : శ్రీలీల

టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో దూసుకెళ్తుంది శ్రీలీల. ఓ పక్క టాప్ హీరోలతో సినిమాలు చేస్తూనే ఎంబీబీఎస్ కూడా చదువుతోంది. గత నెల 'భగవంత కేసరి' చిత్రంలో విజ్జి పాపగా అలరించిన శ్రీలీల ఈ నెల 'ఆది కేశవ' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించనుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు చెప్పింది. ఎంబీబీఎస్ చదవడం గురించి తెలిపింది. "డాక్టర్ కావాలన్నది చిన్నప్పటి కల. డాక్టర్ అవుతానని ఇంట్లో వాళ్లకు మాటిచ్చా. ఆ మాట నిలబెట్టుకుంటా. నటిగా ఉంటూనే ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు రెడీ అవుతున్నా. నటిగా ప్రేక్షకులను అలరించటాన్ని, వేలమంది అభిమానుల అభిమానాన్ని పొందటాన్ని అదృష్టంగా భావిస్తున్నా. దాంతోపాటు డాక్టర్ కావడం అనేది నా తొలి ప్రాధాన్యం. అయితే నా ఒపీనియన్ ప్రకారం.. ప్రతి అమ్మాయికీ వృత్తిపరంగా అలాంటి బ్యాకప్ తప్పక ఉండాలి. నటిగా నా అభినయంతో.. లేదంటే వైద్యురాలిగా చికిత్స అందించడం ద్వారా ప్రజల స్వాంతన ఇవ్వాలను కుంటున్నా" అని తెలిపారు. ప్రస్తుతం 'ఆది కేశవ', 'గుంటూరు కారం', 'ఉస్తాద్ భగతసింగ్', 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాల్లో నటిస్తున్నారు. వైష్ణవ్ తేజ్ హీరోగా నటించిన 'ఆదికేశవ' నవంబర్ 24న విడుదల కానుంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడు.

- శ్రీలీల



## సంక్రాంతికి వెంకటేశ్ అభిమానులకు డబుల్ పండుగ

జనవరి 13న సైంధవ్ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలో వస్తున్న సైంధవ్ టాలీవుడ్ హీరో వెంకటేశ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం సైంధవ్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వెంకటేశ్ 75వ సినిమాగా వస్తోన్న ఈ చిత్రానికి హిట్ ఫేం శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నా డు. 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13నతెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తాజాగా సైంధవ్ ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు. ట్రాక్‌ను నవంబర్ 21న లాంచ్ చేయనున్నట్టు ప్రకటిం చారు. సైంధ వ్ ఫస్ట్ సింగిల్ త్వరలోనే అంటూ వెంకీ అండ్ టీం చిల్ అవుట్ మూడ్‌లో ఉన్న లుక్‌ను విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్ డ్రాప్‌లో సాగే మిషన్ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీ వుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రి యా జెర్మియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంతో బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. ఇప్పటికే మేకర్స్ సైంధవ్ పాత్రలను పరిచ యం చేస్తూ లాంచ్ చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చే స్తోంది. సైంధవ్‌లో శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞగా, రుహానీ శర్మ డాక్టర్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ వికాస్ మాలిక్ పాత్రలో, కోలీ వుడ్ యాక్టర్ ఆర్య మానస్ పాత్రలో కనిపించనున్నారు. సైంధవ్ గ్లింప్స్ వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచే స్తోంది. సైంధవ్ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యాన ర్‌పై వెంకట్ బోయనపల్లి తెరకెక్కిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు.

## ప్రపంచ కప్ మనదే పక్కా : రజనీకాంత్




ఐసీసీ వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ఆదివారం (నవంబర్ 19) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్ ? ఆస్ట్రేలియా మధ్య ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం అభిమానులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఫైనల్స్ కావడంతో క్రికెట్ అభిమానులే కాదు.. అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ మ్యాచ్‌కు స్వయంగా హాజరై వీక్షించే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఫైనల్స్‌పై తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ వంద శాతం గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం భారత్ ? న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌ను రజినీకాంత్ వాంఖడే స్టేడియంలో స్వయంగా కుటుంబ సమేతంగా వీక్షించిన విషయం తెలిసిందే. అనంతరం చెన్నై చేరుకున్న సూపర్ స్టార్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఫైనల్స్‌లో భారత్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 'న్యూజిలాండ్‌తో జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లో మొదట కాసేపు టెన్షన్ పడ్డాం. మొదటి గంటన్నర చాలా ఆందోళనకు గురయ్యాం. ఆ తర్వాత వరుసగా వికెట్లు పడిపోవడంతో గేమ్ మనకు అనుకూలంగా మారింది. ఈ సారి ప్రపంచకప్ మనదే. ఫైనల్స్‌లో వంద శాతం ఖచ్చితంగా భారత్ గెలుస్తుంది' అని ధీమాగా చెప్పారు.



## కొత్త వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు ఆర్య

వైవిధ్యభరితమైన సినిమాలు చేస్తూ? తనకంటూ సౌత్ ఇండస్ట్రీలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో ఆర్య . ఇక ఆర్య నటించిన తమిళ సినిమాలు తెలుగులో కూడా డబ్ అయ్యి మంచి విజయం సాధించాయి. అయితే ఆర్య ఓ కొత్త వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా వెబ్‌సిరీస్ 'ది విలేజ్'. మిలింద్ రాజు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఈ వెబ్ సిరీస్ విడుదల కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్‌లు ప్రేక్షకులను ఆక ట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సిరిస్ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఆర్య తన ఫ్యామిలీతో కలిసి రోడ్ ట్రిప్ కి వెళుతుండగా వారి వాహనం పాడవ్వడంతో ట్రైలర్ మొదలవుతుంది. ఇక ట్రైలర్ గమనిస్తే.. తన ఫ్యామిలీతో కలిసి ఆర్య ఒక భయంకరమైన గ్రామంలో చిక్కుకుంటాడు. అయితే అక్కడున్న వింత మనుషుల నుంచి తన ఫ్యామిలీని రక్షించు కునేందుకు ఆర్య ఎలాంటి సాహసాలు చేస్తాడు అనేది సిరీస్ స్టోరీ. ఇక తొలిసారి గ్రాఫిక్ నవల ఆధారంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సిరీస్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో నవంబరు 24న స్ట్రీమింగ్ కానుంది.

## మొదటి పది నిమిషాలు ఫ్రీ

యానిమల్ సినిమాను డిసెంబర్ 1న పాన్ ఇండియా లెవల్లో హిందీ, తెలుగు, తమిళ,మళయాళం భాషల్లోనూ విడుదల చేయనున్నారు. ఈక్రమంలో ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్ ప్రేక్షకులను థ్రిల్‌కు గురి చేయగా అవి ఓ అంచనా వేయలేకుండా సినిమాలో సమ్‌థింగ్ ఉందనేలా ఉండడంతో సినీ అభిమానుల్లో క్యూరియాసిటీని మరింత పెంచాయి. అయితే సినిమా విడుదలకు ఇంకా 25 రోజుల సమయం ఉన్నప్పటికీ అప్పుడే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలై టికెట్స్‌కు డిమాండ్ పెరిగింది. ఇటీవలే తెలుగులో ఫేమస్ షో అయిన బాలకృష్ణ అన్ స్టాపబుల్‌లో పాల్గొని సినిమా ప్రమోషన్స్ కూడా చేశారు. ఇదిలా ఉండగా ఇప్పుడు ఈ యానిమల్ సినిమా విషయంలో రెండు కీలక అప్డేట్స్ సోషల్‌మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. థియేటర్లలో రిలీజ్‌కు ముందే సినిమాలోని మొదటి పది నిమిషాలను విడుదల చేయాలని ఆ చిత్ర యూనిట్ ఆలోచిస్తున్నదని వార్తలువస్తున్నాయి. అయితే గతంలో బాహుబలి వంటి ఒకటి రెండు సినిమాలు కూడా తమ చిత్రంలోని మొదటి పది నిమిషాలను సినిమా విడుదలకు ముందే ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. ఇప్పుడు అదే ఫార్ములాను ఈ యానిమల్ చిత్ర బృందం చేస్తున్నదని సమాచారం. ఇక సినిమా నిడివి విషయం లోనూ కొన్ని వార్తలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. సినిమా నిడివి 200 నిమిషాలు ఉంటుందని అంటే దాదాపు 3గంటల 20నిమిషాలు ఉండనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలన్నింటిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఇక ఈ సినిమాలో అనీల్ కపూర్, బాబీడియోల్ వంటి స్టార్స్ నటిస్తున్నారు. ఈ సినిమా అనంతరం సందీప్ రెడ్డి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో ఓ సినిమా చేయనున్నాడు.





## నిజంగా నువ్వు ఎంతో గొప్పవాడిని : అనుష్క శర్మ

ఏ రంగంలోనైనా మన అనుకున్న వారికి సక్సెస్ వస్తే.. అందులో కలిగే ఆనందమే వేరు. ఉల్లాసం గా, ఉత్సాహంగా ఎగిరి గంతులేస్తాం. ప్రపంచాన్ని మర్చిపోయి, ఆ మధురా నుభూతిని ఆస్వాదిస్తాం. ముంబై వేదికగా బుధవారం జరిగిన క్రికెట్ ప్రపంచకప్ సెమీ ఫైనల్‌లో విరాట్ కోహ్లీ బ్యాట్‌తో శివతాం డవం ఆడుతుంటే.. చూసి ఎంజాయ్ చేయడం అనుష్క శర్మ వంతైంది. ప్రపంచకప్ అనే కాదు.. గ్రౌండ్, మ్యాచ్ ఏదైనా సరే.. ఆ మ్యాచ్‌కి ఆమె హాజరై ఉంటే.. క్రీజులో కోహ్లీ పరుగుల వర్షం కురిపించినప్పుడల్లా.. అనుష్క శర్మ కూడా అలాగే ఎంజాయ్ చేస్తుంటుంది. అతడు బంతిని బౌండరీకి పంపిస్తే చాలు.. ఆమె నుంచి వెంటనే రియాక్షన్ వచ్చేస్తుంది.

## డీప్ ఫేక్ వీడియోలతో పలువురు హీరోయిన్లకు ఇబ్బందులు

**మొన్న రష్మిక ఇప్పుడు కాజోల్, కత్రినా**



నిన్న రష్మిక, కత్రినా , నేడు కాజోల్ డ్రెస్ ఛేంజింగ్ వీడియో ఇదిగో అంటూ నెట్టింట ఓ వీడియో వైరల్ అవుతోంది. ఇటీవల నేషనల్ క్రష్ రష్మిక మందన్నా డీప్ ఫేక్ వీడియో ఎంతగా వైరల్ అయిందో తెలిసిందే! బ్రిటీష్ ఇండియన్ విమెన్ ఇనఫ్లుయె న్సర్ జారా పటేల్ డీప్ నెక్ ధరించిన ఓ వీడియోకి ఎఐ టెక్నాలజీ ద్వారా రష్మిక ఫేస్‌ను జోడిరచి నెట్టింట వైరల్ చేసిన సంగతి తెలిసిందే! ఈ విషయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సినీ రాజకీయ ప్రముఖులు రష్మికకు మద్దతుగా నిలిచారు. అది మరువక ముందే కత్రీనా కైఫ్‌కు సంబంధించిన మరో వీడియో వైరల్ అయింది. తాజాగా మరో బాలీవుడ్ హీరోయిన ఎఐ టెక్నాల జీకి టార్గెట్ అయింది. ఎఐ ఆకతాయిలు కాజోల్ డీప్ ఫేక్ వీడియో క్రియేట్ చేశారు. ఇంగ్లిష్ సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ రోజీ బ్రీన్ ఈ ఏడాది జూన్ లో 'గెట్ రెడీ విత్ మి' అంటూ ఓ వీడియో పోస్ట్ చేసింది. ఆ వీడియోకు కాజోల్ ముఖాన్ని మార్ఫింగ్ చేసి 'కాజోల్ డ్రెస్ ఛేంజింగ్ వీడియో' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ కావడంతో పలువురు నెటిజన్లు కాజోల్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# హోటల్ గదులకు భారీ డిమాండ్

ఐసీసీ వరల్డ్ కప్ (ఐసీసీ వరల్డ్ కప్ 2023)లో టీమిండియా ఫైనల్స్‌కు చేరుకోగా, అహ్మదాబాద్‌లోని హోటళ్లకు అదృష్టం తలుపులు తెరుచుకున్నట్లు కనిపిస్తోంది. ఈ ఆదివారం (నవంబర్ 19) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనున్న ఫైనల్ మ్యాచ్ కారణంగా నగరంలోని పలు ప్రముఖ హోటళ్లు తమ ధరలను రెట్టింపు చేసినట్లు సమాచారం. సాధారణ రోజుల్లో హోటల్ గదికి ఒక రాత్రి అద్దె రూ.5 వేలు ఉండగా ఇప్పుడు రూ.50 వేలకు పెరిగింది. అంతే కాదు కొన్ని హోటళ్ల ధర రూ.లక్ష వరకు పెరిగినట్లు సమాచారం. ప్రస్తుత నివేదికల ప్రకారం, చాలా హోటళ్లు పూర్తిగా బుక్ చేయబడ్డాయి. కొన్ని లగ్జరీ హోటళ్ళు నవంబర్ 18 నుండి బుకింగ్‌లను తీసుకోవడం ఆపివేసాయి. నిజానికి ప్రపంచకప్ షెడ్యూల్ వెలువడిన వెంటనే ధరల పెంపుపై అహ్మదాబాద్‌లోని హోటళ్లలో ఆందోళన మొదలైంది. దానికి ప్రధాన కారణం నవంబర్ 19న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ గ్రౌండ్ వరల్డ్ కప్ ఫైనల్‌కు ఆతిథ్యం ఇవ్వడమే. ప్రస్తుతం టీమ్ ఇండియా ఫైనల్ చేరడంతో అహ్మదాబాద్ హోటల్స్ కు మరింత డిమాండ్ పెరిగింది. ప్రతిష్టాత్మకమైన హోటల్ గురించి చెప్పాలంటే, వెల్‌కమ్ ఒక రాత్రి గది ధర ఒక లక్ష రూపాయలు. హోటల్ వివంత ఒక రాత్రి అద్దె 90 వేల రూపాయలు. కోర్ట్ యార్డ్ మారియట్ 60 వేలు, హోటల్ నవోదయ 55 వేల రూపాయలు మరియు హిలక్ హోటల్ 63000 రూపాయలు పలుకుతోంది. ప్రస్తుతం నగరంలో ఫైవ్ స్టార్, త్రీ స్టార్ హోటళ్లకు చెందిన 10 వేలకు పైగా గదులు ఉన్నాయి. చాలా వరకు ఇప్పటికే బుక్ అయినట్లు సమాచారం. క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్ కారణంగా అహ్మదాబాద్‌కు విమాన ఛార్జీలు కూడా భారీగా పెరిగాయి.

సాధారణ రోజుల్లో విమాన ప్రయాణ ఛార్జీలు 3500 నుంచి 5 వేల రూపాయల వరకు ఉండగా, వన్ వే ఛార్జీ ఇప్పుడు 25 నుండి 30 వేల రూపాయలకు పెరిగింది. విమాన ఛార్జీలను రాత్రికి రాత్రే 5 నుంచి 7 సార్లు పెంచారు.

ప్రస్తుతం హోటల్, విమాన ఛార్జీలు రెండూ సాధారణ రోజు కంటే 15 నుంచి 20 వేల రూపాయలు ఎక్కువగా ఉన్నాయి. సాధారణ రోజుల్లో అహ్మదాబాద్ నుంచి ముంబైకి వన్ వే విమాన ఛార్జీ దాదాపు 4 నుంచి 5 వేలు. ఇప్పుడు రూ.25 నుంచి 30 వేలకు పెరిగింది. అలాగే నవంబర్ 19న అహ్మదాబాద్ చేరుకునే చాలా విమానాలు దాదాపు పూర్తిగా బుక్ అయ్యాయి. ప్రస్తుతం పరిమిత టిక్కెట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. సాధారణ రోజుల్లో ఢిల్లీ నుంచి అహ్మదాబాద్‌కు వన్ వే విమాన ఛార్జీ దాదాపు రూ.3500 ఉండేది కానీ నవంబర్ 18న విమాన టిక్కెట్ ధర రూ.23000కి పెరిగింది. ముంబై నుంచి అహ్మదాబాద్‌కు విమాన ఛార్జీ రూ.3500 నుంచి రూ.28000కి పెరిగింది. కోల్‌కతా నుంచి అహ్మదాబాద్‌కు వన్ వే ఛార్జీ రూ.7000 నుంచి రూ.36000కి పెరిగింది. అలాగే చెన్నె నుండి అహ్మదాబాద్ కు 5000 నుండి 24000 రూ. పెరిగినట్లు సమాచారం.



### ప్రపంచ కప్ 2023 ముగింపు వేడుకలో
## మెరువనున్న పాప్ స్టార్ దువాలిపా..!



ఐసీసీ ప్రపంచ కప్ 2023 మెగా టోర్నీ ముగింపు దశకు చేరుకుంది. ఆదివారం జరనున్న ఫైనల్ కోసం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం సిద్ధమవుతోంది. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో ఆస్ట్రేలియా విజయం సాధించి.. ఫైనల్ కు దూసుకెళ్లింది. దీంతో భారత్–ఆస్ట్రేలియా మధ్య టైటిల్ పోరు జరుగనుంది. అయితే ఫైనల్ మ్యాచ్ కు సంబంధించి ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. బీసీసీఐ ముగింపు వేడుక నిర్వహణపై ఎటువంటి సమాచారం ఇవ్వనప్పటికీ.. వరల్డ్ ఫేమస్ సింగర్ 'దువా లిపా' ప్రత్యేక ప్రదర్శన ఉంటుందని సమాచారం. దువా ఛాంపియన్స్ లీగ్‌తో సహా కొన్ని ఇతర క్రీడా కార్యక్రమాలలో ప్రదర్శన ఇచ్చింది. యూకేకి చెందిన ఈ లేడీ సింగర్ కు వరల్డ్ వైడ్ గా కోట్లలో అభిమానులు ఉన్నారు. తన ఆటపాటతో కోట్లలో అభిమానులను సంపాదించుకుంది. ఆమె ఇటీవల పాడిన 'హౌడిని ట్రాక్' రికార్డు స్థాయిలో వ్యూస్ సాధించి.. గ్లోబల్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. కేవలం ఐదు రోజుల్లోనే 27 మిలియన్ల వ్యూస్ సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే.. దువా లిపా ముగింపు వేడుకల్లో ప్రదర్శన ఇస్తున్నట్లు వరల్డ్ కప్ కు అధికారిక బ్రాడ్ కాస్టర్ గా ఉన్న స్టార్ స్పోర్ట్స్ కూడా తెలిపింది. ఆమె ఆటపాటతో ఈ వరల్డ్ కప్ అద్భుతంగా ముగియనుందని స్టార్ స్పోర్ట్స్ చెప్పుకొచ్చింది. ప్రపంచ కప్ 2023 సెమీ–ఫైనలిస్టులతో పరస్పర చర్యలో.. దువా లిపాను శుభ్?మాన్ గిల్, కేఎల్ రాహుల్, కేన్ విలియమ్సన్ మొదలైన క్రికెటర్లు కొన్ని ప్రశ్నలు అడిగారు. ఇంటరాక్షన్ సమయంలో.. మీరు ఏ పాటను ప్రదర్శిస్తారని గిల్ అడిగాడు. చూడాలి మరీ ఫైనల్ లో దువా ప్రదర్శన ఇస్తుందో లేదో%ూా%. ఇదిలా ఉంటే.. ఫైనల్ లో భారత వైమానిక దళం వైమానిక ప్రదర్శన చేస్తుందని ఇప్పటికే తెలిపింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు సూర్య కిరణ్ ఏరోబాటిక్ టీమ్ పది నిమిషాల పాటు ప్రజలను ఆకట్టుకుంటుందని గుజరాత్ డిఫెన్స్ పీఆర్వో ప్రకటించారు.

### మ్యాచ్ టికెట్ల కోసం
## ఎగబడిన ఫ్యాన్స్

**విశాఖలో క్రికెట్ ఫీవర్ అపుడే స్టార్ట్ అయిపోయింది..భారత్-ఆస్ట్రేలియా మధ్య విశాఖ వేదికగా జరగనున్న టీ20 మ్యాచ్‌కు ఆఫ్‌లైన్‌లో టికెట్ల అమ్మకం ప్రారంభమైంది. ఇప్పటికే ఆన్‌లైన్ టికెట్ల విక్రయం పూర్తి కాగా. శుక్రవారం (నవంబర్ 17) నుంచి ఆఫ్‌లైన్‌లో అమ్ముతున్నారు.దీంతో టికెట్ల కోసం కౌంటర్ల వద్ద యువత ఎగబడ్డారు. మహిళలు సైతం టికెట్లకు పోటీపడ్డారు. మధురవాడలోని క్రికెట్ స్టేడియంతో పాటు మున్సిపల్ స్టేడియం, గాజువాకలోని ఇండోర్ స్టేడియంలో టికెట్లను విక్రయిస్తున్నారు. టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి.. ఆన్‌లైన్‌లో టిక్కెట్లు దొరక్కపోవడంతో ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు కోసం ఫ్యాన్స్ బారులు తీరారు. చాలా రోజుల తర్వాత విశాఖలో క్రికెట్ మ్యాచ్ జరుగుతుండటంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. మొత్తానికి విశాఖకు క్రికెట్ ఫీవర్ పట్టుకుంది. కాగా ఈ మ్యాచ్‌కు సంబంధించి రూ.600, 1,500, 2,000, 3,000, 3,50, 6,000 ధరల్లో టికెట్లను అందుబాటులో ఉంచారు. టికెట్లను కొనుగోలు చేసేందుకు జనాలు పెద్ద ఎత్తున రావడంతో విశాఖలో సందడి వాతావరణం కనిపిస్తోంది. టికెట్ల కోసం కొందరు యువకులు గురువారం రాత్రి స్టేడియాల దగ్గరే నిద్రపోయారు. మహిళలు సైతం శుక్రవారం వేకువజాము నుంచే క్యూలైన్లలోకి చేరుకుని టికెట్ల కోసం పోటీ పడ్డారు.కాగా ప్రతిష్ఠాత్మక వరల్డ్ కప్ పూర్తికాగానే నవంబర్ 23 నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. విశాఖపట్నం, తిరువనంతపురం, గౌహతి, నాగ్‌పూర్, బెంగళూరు వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. రెండో మ్యాచ్ నవంబర్ 26న, మూడో మ్యాచ్ నవంబర్ 28న, నాలుగో మ్యాచ్ డిసెంబర్ 1న, ఐదో, చివరి మ్యాచ్ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో కాకుండా బెంగళూరులో జరగనుంది.**

### ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిధిగా రానున్న
## ప్రధాని మోదీ..!



అహ్మదాబాద్‌లో జరగనున్న వన్డే క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్నట్టు తెలుస్తోంది. మొదటి సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌పై విజయం సాధించి భారత్, రెండో సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై విజయం సాధించి ఆస్ట్రేలియా వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఈ రెండు జట్లు వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా అమీతుమీ తేల్చుకోనున్నాయి. నవంబర్ 19న 2023 వన్డే క్రికెట్ వరల్డ్‌కప్ ఫైనల్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగబోతోంది. 1 లక్షా 32 వేల మంది ప్రేక్షకుల మధ్య భారత్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ నేరుగా తిలకించేందుకు ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు కూడా హాజరుకానున్నారు. ఇప్పటికే టీమిండియా అహ్మదాబాద్‌కు చేరుకుంది. నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ వరల్డ్‌కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని టీమ్ ఇండియా తన ఫైనల్ మ్యాచ్‌లోనూ దిగ్విజయంగా నిలవాలని కోట్లాది మంది అభిమానులు కోరుకుంటున్నారు. 2011 వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌కు సోనియాతో పాటు రాహుల్ గాంధీ కూడా వస్తారని సమాచారం. అహ్మదాబాద్‌లో నరేంద్ర మోదీ స్టేడియం రూపుదిద్దుకున్న తర్వాత స్టేడియం కెపాసిటీని అమాంతం పెంచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంను ఆవిష్కరించారు. ఈ స్టేడియంకు మొత్తం 21 ఎంట్రీ గేట్లు ఉన్నాయి. 2006లో ఈ స్టేడియంలో మార్పులు చేయడం మొదలుపెట్టారు. ఈ స్టేడియంలో మొత్తం మూడు పిచ్‌లను ఫైనల్ మ్యాచ్ కోసం తయారు చేశారు. స్టేడియంలో పిచ్ స్లోగా ఉంటుంది. నవంబర్ 19న జరిగే ఫైనల్ మ్యాచ్‌కి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సాధారణంగానే క్రికెట్‌కు పెద్ద అభిమానిగా ఉన్నారు మోదీ. నాలుగోసారి భారత్ వరల్డ్‌కప్ ఫైనల్ స్టేజ్‌కు చేరింది. దీంతో మోదీ నేరుగా మ్యాచ్‌ను వీక్షించేందుకు అహ్మదాబాద్ రానున్నట్టు సమాచారం. సెమీ ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై కోహ్లీ, షమీలను మోదీ కొనియాడారు. చివరిసారిగా ఇండియా–ఆస్ట్రేలియా జరిగిన బోర్డర్–గవాస్కర్ నాలుగవ టెస్ట్ మ్యాచ్‌కు మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇండియా, ఆస్ట్రేలియా మధ్య జరిగిన టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు ఆటను ప్రధాని మోదీ వీక్షించారు. ఇక మళ్లీ నవంబర్ 19న ఇండియా–ఆస్ట్రేలియా మధ్య జరగనున్న వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌ను మోదీ ప్రత్యక్షంగా తిలకించనున్నారు .




## బౌలర్ల పాత్ర చాలా కీలకం కానుంది

వరల్డ్ కప్ 2023 ఫైనల్ కోసం ప్రపంచమంతా ఎదురుచూస్తుంది. ఈ మెగా టోర్నీ చివరిపోరులో ఏ జట్టు టైటిల్ గెలుస్తుందో అని అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ ఫలితం రావాలంటే ఒక్కరోజు వేచిచూస్తే సరిపోతుంది. ఇదిలా ఉంటే.. ఈ టోర్నీలో టీమిండియా అద్భుత ప్రదర్శన చూపించింది. ఆడిన అన్ని మ్యాచ్?ల్లోనూ గెలిచి ఫైనల్?కు చేరుకుంది. ఇక ఫైనల్స్ లోనూ ఇదే జోరు చూపించి టైటిల్ గెలువాలని భారత అభిమానులు కోరుతున్నారు. మరోవైపు ఆస్ట్రేలియా జట్టు తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడి.. అన్ని మ్యాచ్‌ల్లో గెలుపొందింది. అంతేకాకుండా.. సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడిరచి ఫైనల్లోకి అడుగుపెట్టింది. ఈ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ చాలా అద్భుతంగా ఉండనుంది. కొన్ని ప్రిడిక్షన్స్ ప్రకారం.. టీమిండియా ఇన్నింగ్స్ వేగంగా ప్రారంభించి.. ఆ తర్వాత ఎదురుదెబ్బలను ఎదుర్కొంటుందని తెలుపుతున్నారు. మరోవైపు.. ఫైనల్ మ్యాచ్?లో విరాట్ కోహ్లీ మరో సెంచరీ సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పుతాడని.. ఫైనల్ మ్యాచ్?లో జట్టును గెలిపించడంలో కీలకపాత్ర పోషిస్తాడనే అంచనాలు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో బౌలర్ల పాత్ర చాలా కీలకం కానుంది. స్పిన్ బౌలర్ల పాత్ర చాలా బలంగా ఉంటుందని అంచనా. ఇదిలా ఉంటే.. ఫైనల్ మ్యాచ్‌లో వాతావరణం కొంత ప్రభావాన్ని చూపుతుంది. వాతావరణం కారణంగా ఆటను నిలిపివేయకపోతే.. ఈ మ్యాచ్‌లో భారత్‌కే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసే అవకాశాలున్నాయి. ఈ మ్యాచ్‌లో.. ఆస్ట్రేలియా తరపున మిచెల్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మిచెల్ స్టార్క్, పాట్ కమ్మిన్స్ ప్రధాన పాత్రలు పోషించనున్నారు. భారత్ నుంచి రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ దూకుడుగా ఆడనున్నారు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, జస్ప్రీత్ బుమ్రా ప్రధాన పాత్రలు పోషించనున్నారు. ఇక.. మహమ్మద్ షమీ కీలక పాత్ర పోషించనున్నాడు. ఈ ప్రపంచకప్ ను భారత్ సొంతం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రిడిక్షన్స్ చెబుతున్నాయి.





# గ్యారంటీలకు గాంధీలు క్షమాపణలకు బంట్రోతులా?

**కాంగ్రెస్ పార్టీ తేలు వంటిది**
**కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దు..**
**చెప్పినవి చెప్పినట్లు చేస్తున్న బీఆర్ఎస్ ను నమ్ముదామా లేదా కొత్త కథలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్ముదామా ?**
**ఆ రెండు పార్టీలు ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించవు**
**పదిసార్లు అవకాశం ఇస్తే ఏమీ చేయని కాంగ్రెస్ ఒక్క అవకాశం ఇవ్వాలని అడగడం విడ్డూరం**
**నిత్యం తెలంగాణ ప్రజల బాగు కోసం ఆలోచించే సీఎం కేసీఆర్ ను ఆశీర్వదించండి**
**బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి.**
**నందిపేట్ లో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**







తెలంగాణ వీణ, హైదరాబాద్ : గ్యారంటీలకు గాంధీలు... క్షమాపణలకు బంట్రోతులా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. సోనియా, రాహుల్ గాంధీలు అమవీరుల స్థూపం ముందు మోకరిల్లినా వారి పాపాలకు ప్రాయశ్చిత్తం ఉండదని పేర్కొన్నారు. అమరవీరులపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిదంబరం చేసిన వ్యాఖ్యలపై "ఎక్స్" ద్వారా కవిత ఘాటుగా స్పందించారు. తెలంగాణ వీణ, నందిపేట్ : పదేళ్లలో ఒక్కసారి కూడా గాంధీ కుటుంబానికి వందలాది తల్లుల కడుపు కోత గుర్తురాకపోవడం బాధాకరమన్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను మోసం చేసిన గాంధీలు కనీసం స్వయంగా క్షమాపణ చెప్పలేరా అంటూ నిలదీశారు. గ్యారంటీలకు గాంధీలు, క్షమాపణలకు బంట్రోతులా అంటూ ఆక్షేపించారు.ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను మోసం చేసిన గాంధీలు కనీసం స్వయంగా క్షమాపణ చెప్పలేరా? అని అడిగారు. "పదేండ్లలో ఒక్కసారి కూడా మీ కుటుంబానికి వందలాది తల్లుల కడుపు కోత గుర్తు రాకపోవడం బాధాకరం!. ఈ గడ్డమీద జోడోయాత్రలు చేసి ఒక్కసారి కూడా జై తెలంగాణ చెప్పకపోవడం దారుణం. ఈ రోజుకీ మీకు అమరవీరుల స్థూపానికి దారి తెలియకపోవడం అత్యంత బాధాకరం." అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తేలు వంటిదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెప్పినవి చెప్పినట్లు చేస్తున్న బీఆర్ఎస్ ను నమ్ముదామా లేదా కొత్త కథలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్ముదామా అన్నది ఆలోచించాలని కోరారు. ఆ రెండు పార్టీలు ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించవని విమర్శించారు. నిత్యం తెలంగాణ ప్రజల బాగు కోసం ఆలోచించే సీఎం కేసీఆర్ ను మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. నందిపేట్ మండలంలో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డితో కలిసి కవిత గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత గారు ప్రసంగిస్తూ... బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల గురించి ఆలోచించవని విమర్శించారు. చెప్పినవి చెప్పినట్లు చేస్తున్న బీఆర్ఎస్ ను నమ్ముదామా లేదా కొత్త కొత్త కథలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్ముదామా అన్నది ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తేలు వంటిదని ధ్వజమెత్తారు. ఒక్క అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అంటున్నదని, 10 సార్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ ఏం చేసిందని నిలదీశారు. కర్నాటకలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చే ప్రయత్నం చేయడం లేదని, పెన్షన్లు, కరెంటు ఇవ్వడం లేదని విమర్శించారు. గతంలో ఆ రాష్ట్రంలో 9 గంటలు వస్తున్న కరెంటును 5 గంటలకు పరిమితి చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మరొకసారి మోసపోదామా లేదా మంచి పనులు చేస్తున్న కారు గుర్తుకు ఓటేద్దామా అన్నది ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో రూ. 200 మాత్రమే పెన్షన్ ఇచ్చేవాళ్లని, ఇప్పుడు ఊరిలో ఎంత మంది అర్హులు ఉంటే అంతమందికి రూ. 2 వేల పెన్షన్లను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని వివరించారు. ఎన్నికల పూర్తయిన వెంటనే ఆ మొత్తాన్ని రూ. 3 వేలకు పెంచాలని, ఐదేళ్లలో వాటిని రూ. 5 వేలకు పెంచుకుంటూ వెళ్లాలని సీఎం కేసీఆర్ సంకల్పించారని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కటాఫ్ డేట్ తో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ పెన్షన్లు అందిస్తామని ప్రకటించారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సకాలంలో ఎప్పుడూ ఎరువులు అందించలేదని, సాగు, తాగు నీళ్లు ఇవ్వలేదని, అటువంటి పార్టీ మనకు అవసరమా అన్నది ఆలోచించాలని కోరారు. ఏమీ ఆదారంలేని పేద మహిళలకు సౌభాగ్య లక్ష్మీ పేరిట రూ. 3 వేల పెన్షన్ ను అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని వివరించారు. ఆర్థిక భారం తగ్గించాలన్న ఉద్దేశంతో కూ. 1200 గా ఉన్న గ్యాస్ సిలిండర్ ను రూ. 400కే సబ్సిడీ కింద ఇస్తామని అన్నారు. రైతు బంధు మొత్తం పెంపు, సన్న బియ్యం పంపిణీ, కేసీఆర్ రక్ష బీమా పథకాల గురించి వివరించారు. జీవన్ రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## ముషీరాబాద్‌లో ముక్కోణపు పోటీ

**ఎంపిగా ఉన్న పరిచయాలతో అంజన్ దూకుడు**
**రెండోసారి గెలుపుకోసం ఎమ్మెల్యే ముఠాగోపాల్ యత్నం**

తెలంగాణ వీణ, హైదరాబాద్ : నగరం నడిబొడ్డున అతి ముఖ్యమైన అసెంబ్లీ సెగ్మెంట్ ముషీరాబాద్ నియోజకవర్గంలో పోటీ తీవ్రంగా ఉంది. ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ మధ్య పోటీ ఉంది. బిజెపి అభ్యర్థి పూజరాజు ఉన్నా పెద్దగా ప్రభావం చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇకపోతే ఎంపిగా గతంలో ఉన్న అంజన్ కుమార్ యాదవ్ ఇప్పుడు అభ్యర్థిగా దిగడంతో తనకున్న పరిచయాలతో దూసుకుపోతున్నారు. ఒకప్పుడు ఇక్కడ బిజెపి నేత లక్ష్మణ్ గెలిచారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే ప్రాంతం కావడంతో కార్మికులు, మైనార్టీలు ఎక్కువగా నివసిస్తుంటారు. ఎన్నికలేవైనా వీరే ఓట్లే కీలకంగా ఉంటాయి. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిస్తే మంత్రి పదవి ఖాయం అనే సెంటిమెంట్ కూడా ఉంది. మాజీ సీఎం టి.అంజయ్య, శ్రీపతి రాజేశ్వర్, కోదండరెడ్డి, నాయిని నర్సింహారెడ్డి వంటి నేతలు ఇక్కడ నుంచి పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ప్రధాన పార్టీలు ముషీరాబాద్ సెగ్మెంట్ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుంటాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ సిట్టింగ్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠాగోపాల్ రెండోసారి గెలవాలనే పట్టుదలతో ఉన్నారు. కాగా 2004, 2009లో సికింద్రాబాద్ ఎంపీగా రెండుసార్లు గెలిచిన అంజన్‌కుమార్‌యాదవ ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఆయన ఎంపీగా చేసినపుడు ఈ నియోజకవర్గం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోనే ఉండడంతో ఆయనకు పూర్తి అవగాహన ఉందంటున్నారు. బీజేపీ జాతీయ నేత, ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ఆశీస్సులతో ప్రస్తుతం పూసరాజు ఆ పార్టీ తరఫున తన అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో ఉన్నారు. ముషీరాబాద్‌లో అధికంగా పేద, మధ్యతరగతి కుటుంబాల వారే నివసిస్తుంటారు. దాదాపు అన్ని బీసీ కులాల వారు ఉంటారు. ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీలు కూడా ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో అధికంగానే ఉన్నారు. ఇక్కడి నుంచి 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ముఠాగోపాల్ 2018 ఎన్నికల్లో మళ్లీ బరిలో నిలిచి తొలిసారి గెలిచారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అంజన్ కుమార్ కొడుకు అనిల్‌కుమార్యాదవ్, బీజేపీ నుంచి పోటీ చేసిన కె. లక్ష్మణ్ ఓటమిచెందారు. నియోజక వర్గంలోని భోలక్ పూర్, బంగ్లాదేశ్, రాంనగర్, దయారా మార్కెట్, అడిక్‌మెట్ తదితర ప్రాంతాల్లో ముస్లిం ఓటర్లు అధికంగా ఉన్నారు. అశోక్‌నగర్, ముషీరాబాద్, గోల్కొండ చౌరస్తా తదితర ప్రాంతాల్లో క్రిస్టియన్ ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. అభ్యర్థి గెలుపులో వీరి ఓట్లే కీలకంగా ఉంటాయి. ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి గెలిపిస్తుందనే ధీమాతో అంజన్ కుమార్ ఉన్నారు. అంతేకాకుండా ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గంపై తనకు పూర్తి అవగాహన ఉందని, ఇక్కడి ప్రజల సమస్యలను తెలిసిన వాడినని చెప్పుకుంటున్నారు. తనకు గెలుపునకు వస్తే ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందంటున్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్‌పై ఉన్న వ్యతిరేకత కూడా తనకు అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు. కాంగ్రెస్? ఆరు గ్యారంటీ పథకాలు తనకు కలిసి వచ్చే అంశాలని కూడా ఆయన నమ్ముతున్నారు. సెగ్మెంట్?లోని యాదవుల ఓట్లు తనకే పడతాయని, బీసీ కులాలు, మైనార్టీ ఓటర్లు కాంగ్రెస్ వైపు ఉండడం కూడా తనకు కలిసివస్తుందని నమ్ముతున్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా పని చేసిన రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ప్రస్తుతం జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన ఆశీస్సులతోనే పార్టీ నుంచి టికెట్ దక్కించుకున్న పూస రాజు ఈసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పూస రాజు తండ్రి పూస స్వామి గతంలో కాంగ్రెస్‌లో కీలక నేతగా కొనసాగారు. ఆయనకు ఇక్కడున్న పలుకుబడి రాజుకు అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు. బీజేపీకి బలమైన కేడర్ , `ఉండడంతో గెలుపుపై ధీమాతో ఉన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పథకాలు, రాష్ట్రంలోని ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత కలిసి వస్తుందని పూస రాజు చెబుతున్నారు. కేసీఆర్ ఇమేజ్, ప్రభుత్వ పథకాలే తనను గెలిపిస్తాయన్న ధీమాతో ముఠా గోపాల్ ఉన్నారు. 2 నెలలుగా ప్రచారం కొనసాగిస్తూ.. తను చేసిన అభివృద్ధి పనులతో ప్రజల్లోకి వెళ్తున్నారు.

# కాంగ్రెస్ విజయం తెలంగాణకు స్వర్ణయుగానికి నాంది

**72 గంటల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం**
**సీఎం, మంత్రులందరూ ప్రజాదర్బార్‌తో ప్రజల్లోనే**
**తాము అధికారంలోకి రాగానే కులగణన**
**ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం**








తెలంగాణ వీణ, వరంగల్ : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రగతిభవన్ పేరును ప్రజాపాలన భవన్‌గా మారుస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 72 గంటల్లోపే ప్రజల ఫిర్యాదుల పరిష్కారం కోసం సీఎం, రాష్ట్ర మంత్రులందరూ క్రమం తప్పకుండా ప్రజా దర్బార్‌లు నిర్వహిస్తారన్న ఆయన సీఎం ఇంటి తలుపులు 24గంటల పాటు తెరిచే ఉంటాయని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ విజయం తెలంగాణకు స్వర్ణయుగానికి నాంది పలుకుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. జవాబుదారీ, పారదర్శకత, ప్రజా తెలంగాణ నిర్మాణం కోసం వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మరో 17 రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పినపాక, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వరంగల్ ఈస్ట్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలపై ధ్వజమెత్తారు. తెలంగాణతో తనకు రాజకీయ సంబంధం లేదన్న రాహుల్ గాంధీ ఈ రాష్ట్రంతో తనకున్నది కుటుంబ సంబంధమని చెప్పారు. జవహర్ లాల్.. ఇందిర గాంధీ, రాజీవ్ సోనియా గాంధీకి తెలంగాణతో విడదీయరాని సంబంధం ఉందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీఆర్ఎస్ పాలన అంతా అవినీతిమయంగా సాగిందని విమర్శించారు. ప్రభుత్వం చేసే ప్రతి పనిలోనూ ఆ పార్టీ నేతల అవినీతి వెలుగుచూసిందన్నారు. దళిత బంధు పథకం కోసం ప్రతీ ఎమ్మెల్యే రూ.3 లక్షలు తీసుకున్నారనీ, కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందన్నారు. రూ. లక్షకోట్ల ప్రజాధనాన్ని కెసిఆర్ తన ఇంట్లో దాచుకున్నారని ఆరోపించారు. ధరణి పోర్టల్ ద్వారా వేల ఎకరాలను కబ్జా చేసిన కేసీఆర్.. పేదల భూములనూ వదల్లేదని మండిపడ్డారు. మంత్రి వర్గంలో ఆదాయవనరులున్న శాఖలను కేసీఆర్ తన వద్దే ఉంచుకున్నారని విమర్శించారు. తెలంగాణ ఎన్నికల్లో వేర్వేరుగా బరిలో ఉన్నా.. బీజేపీ, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటేనన్నారు. తెలంగాణలో బీజేపీ టైర్ పంక్చరైందన్న రాహుల్ గాంధీ ఆ పార్టీ ముున్ముందు తెలంగాణలో ఇక కనిపించదని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్యే పోటీ ఉందన్నారు. త్వరలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ సృష్టించబోతోందని జోస్యం చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్న రాహుల్ రాష్ట్ర ప్రజల కలలు, ఆశయాలను సాకారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా జాతీయ కులగణన చేపడతామన్నారు. రాష్ట్రంలో 24 గంటల కరెంట్ వస్తున్నదని చెబుతోన్న కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. వాస్తవానికి కేవలం ఆయన ఉండే ప్రగతిభవన్‌కు మాత్రమే 24 గంటల కరెంట్ సరఫరా అవుతుందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాటను, చేసిన వాగ్దానాన్ని అమలు చేసి చూపించే పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఎన్నికల ముందు కర్ణాటకలో ప్రకటించిన గ్యారంటీలను అమలు చేస్తున్నామన్న ఆయన తెలంగాణలో ప్రకటించిన మెనిఫెస్టో, డిక్లరేషన్లు, చేసిన ఆరు గ్యారంటీలనూ కచ్చితంగా అమలు చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చాకా మొదటి కేబినెట్ సమావేశంలోనే ఆరు గ్యారెంటీల ఫైల్ పై సంతకం చేస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ స్కూల్ విద్యార్థి కేసీఆర్..!**

సీఎం కేసీఆర్‌ను రాహుల్ గాంధీ కాంగ్రెస్ స్కూల్ నుంచి వచ్చిన విద్యార్థిగా పేర్కొన్నారు. ప్రతిసారి కాంగ్రెస్ రాష్ట్రానికి ఏమి చేసిందని చెబుతోన్న కేసీఆర్ .. అసలు తన అస్తిత్వాన్ని మరిచిపోయారని ఎద్దేవా చేశారు. 'కేసీఆర్ కూడా కాంగ్రెస్ బడి నుండి వచ్చిన విద్యార్థినే.. ఇప్పుడు మీరు ఓ రోడ్డుపై నడుస్తున్నారో ఆ రోడ్డు నిర్మించింది కాంగ్రెసే మీరు ఉంటోన్న, పదేళ్ల నుండి దోచుకుంటోన్న హైదరాబాద్ ను ఐటీ కాపిటల్ ను చేసింది కాంగ్రెసే' అని కేసీఆర్‌కు చురకలంటించారు.

# బీజేపీ అభ్యర్థి రామచంద్రరావుకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న సినీ నటి ఖుష్బూ

తెలంగాణ వీణ,మల్కాజిగిరి: ప్రముఖ సినీ నటి, తమిళనాడు బీజేపీ నాయకురాలు ఖుష్బూ శుక్రవారం మల్కాజిగిరిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి ఎన్ రామచంద్రరావుకు మద్దతుగా ఆమె ప్రచారంలో పాల్గొన్నారు. యాప్రాల్ చౌరస్తా నుంచి ఆమె ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి బీజేపీ అభ్యర్థి రామచంద్రరావును భారీ మెజార్టీ తో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు, యాప్రాల్ ప్రాంతంలో తమిళ ఓటర్లు అధికంగా ఉండటంతో సినీ నటి కుష్బూ మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి రామచద్రరావు కు తమ ఓటును వెయ్యాలని స్థానిక ప్రజలను ఉద్దేశించి తమిళ్ లో ప్రసంగించారు.





Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written